
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 10 మే 2023





ముందస్తు పరీక్షలు నిర్వహించుకోవాలి

డీఎంహెచ్ఓ అప్పయ్య



నవతెలంగాణ-ములుగు

మహిళలు వ్యాధుల పట్ల ముందస్తు పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) అల్లెం అప్పయ్య తెలిపారు. 9వ రోజు మంగళవారం ఆరోగ్య మహిళ క్లినిక్‌లు 9 వారాలు పూర్తి అయిన సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి రొయ్యూరు లోని ఆకుల వారి ఘనపూర్-3 ఉపకేంద్రంలో ఆరోగ్య మహిళ క్లినిక్‌ను మంగళవారం సందర్శించి మహిళలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరంల పైబడిన ప్రతి మహిళ ఆరోగ్య సమస్యలు ఉంటే ఆరోగ్య మహిళ క్లినిక్‌లను సంప్రదించాలన్నారు. ఇప్పటివరకు మహిళా ఆరోగ్య క్లినిక్ లో జిల్లాలో 1241 మంది మహిళలకు పరీక్షించామన్నారు. ఉచిత వైద్య సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకులం విద్యార్థిని ప్రతిభ

మండల టాపర్‌గా సందెల మేఘన(913/1000)



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ ఇంటర్ పరీక్షా ఫలితాలు మంగళవారం విడుదలైన విషయం తెలిసిందే. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని సందెల మేఘన ఎంపీసీ గ్రూపులో ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి 1000 మార్కులకు గాను 913(434+479) మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. కాగా పాఠశాల ఉపాధ్యాయులు, పాత్రికేయులు సందెల మేఘనకు అభినందనలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ కుల సంఘాల అధ్యక్షులు మేఘనను అభినందించారు.

ఎండలు జోరు...కూలీలు బేజారు

ఉపాది ప్రదేశాల్లో కనిపించని వసతులు
పట్టించుకోని అధికారులు
ఇబ్బందుల్లో కూలీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

భానుడు భగభగకు తోడుగా డీఆర్డీఏ,ఉపాధిహామీ అధికారుల నిర్లక్ష్యంగా ఉపాధి కూలీల పాలిట శాపంగా మారుతోంది.పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ వసతితోపాటు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాల్సి ఉండగా అవేమి కానరావడం లేదు.గత్యంతరం లేక తామే ఇండ్ల నుంచి బాటిళ్లను తెచ్చుకుంటున్నామని, అయితే అవి పని పూర్తియ్యేవరకు సరిపోవడం లేదంటున్నారు. అలాగే నీడ వసతి కూడా ఎక్కడా ఏర్పాటు చేయడం లేదని, ఇక పని సమయంలో గాయపడ్డ,వడదెబ్బకు గురైన ప్రథమ చికిత్స అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో లేవని చెబుతున్నారు.

ఉపాధిహామీలో పనిచేసే కూలీలు ఎండలకు అలసిపోతే కాసేపు సేద తీరేందుకు భోజన సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం గతంలో టెంట్‌లను సరఫరా చేసింది. వాటిని పిల్డ్ అసిస్టెంట్లు పనిచేసే ప్రాంతాలకు తీసుకెళ్లి కూలీలకు నీడ కల్పించేవారు అయితే ప్రభుత్వం 2020 మార్చి 20న పిల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి గతేడాది ఆగస్టులో తిరిగి మళ్ళీ విధుల్లోకి తీసుకుంది.అయితే గతంలో వారికి ఇచ్చిన టెంట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. సంబంధించిన అధికారులు వాటిపై దష్టి సారించకపోవడంతో అవి ఎక్కడికి వెళ్లాయనే ప్రశ్న తలెత్తుతోంది. అలాగే పనిచేసే చోట కూలీలు గాయపడితే వారికి ప్రథమ చికిత్స సంధించేలా మెడికల్ కిట్లు సైతం అందించారు.2016 వరకు వీటిని అందించిన ప్రభుత్వం ఆ తరువాత వాటిని విస్మరించింది.ఎండల్లో పనిచేసే కూలీలకు తాగునీరు అందుబాటులో ఉంచడం ఎంతో కీలకం కనీసం ఆ సదుపాయం సైతం అధికారులు కల్పించకపోవడం గమనార్హం.

పత్తాలేని పరికరాలు...

ఉపాది పనులకు హాజరైయ్యే కూలీలకు అవసరమైన పరికరాలను గతంలో ప్రభుత్వమే సరఫరా చేసేది. గడ్డపారలు, పారలు,ఇనుప తట్టలు,చెట్లను నరికివేసేందుకు గొడ్డళ్లు,కొడవళు అందించేది. క్రమంగా వాటి సరఫరా సైతం నిలిపివేసింది.దీంతో కూలీలు వాటిని సొంతగా కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సిన దుస్థితి. తాగునీటి కోసం కూలీలకు గతంలో రూ.5 చెల్లించేవారు. అలాగే ఏప్రిల్,మే నెలల్లో ఎండల్లో పనిచేసే కూలీలకు 20 శాతం అదనపు వేసవి భత్యం చెల్లించేవారు. ఇటీవల ఉపాధిహామీ పథకంలో సవరణలు చేసిన కేంద్రం కూలీలకు అందాల్సిన ఈ రెండు ప్రయోజనాలను నిలిపివేసింది. పరికరాల మాట అటుంచుతే కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో పనులకు హాజరైయ్యేవారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పని ప్రదేశాల్లో వసతులు కల్పించేలా చూడాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.



మండలంలో గ్రామపంచాయితీలు-15
జాబ్ కార్డులు-8.735
నమోదు చేసుకున్న కూలీలు-20,701
పనులకు హాజరవుతున్న కూలీలు-2,982



ఆయిల్ పామ్ సాగు రాబడిపై రైతులకు వివరించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా వచ్చే రాబడి వివరాలను రైతులకు సంపూర్ణంగా వివరించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్‌లో సంభందిత అధికారులతో ఆయిల్ పామ్ సాగు పై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగు లాభదాయకం అని, రైతులు ప్రత్యామ్నాయ పంట క్రింద ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరానికి 12వేల800 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. గత ఏడాది జిల్లా కు కేటాయించిన 5000 మొక్కల లక్ష్యంలో కేవలం 40శాతం మేర మాత్రమే పూర్తి చేసామని అన్నాడు. పకడ్బందీ ప్రణాళికతో ఈ సంవత్సరం లక్ష్యాల సాధనకు కషి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 45 క్లస్టర్ వారీగా నెల వారి లక్ష్యాలు నిర్దేశించుకోని వాటి సాధనకు వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారులు కషి చేయాలని అన్నారు. వచ్చే 3 నెలల్లో దాదాపు 2600 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు పంట కోతల సమయంలో ఆయిల్ పామ్ సాగుపై సంపూర్ణ సమాచారంతో రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుతో పాటు మొదటి మూడు సంవత్సరాల పాటు అంతర్ పంటల సాగు వల్ల రైతులు ఆదాయం పొందే అవకాశం ఉందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు అంతర్ పంటగా వరి మినహాయించి మొక్కజొన్న, అరటి, పసుపు, మిరప, పొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ, పెసర్లు, మినుము, అలసంద, పూలు, కూరగాయల వంటివి సాగు చేయవచ్చని రైతులకు వివరించాలన్నారు. రైతులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, ఆసక్తి గల రైతులు డీడీ చెల్లించిన వెంటనే డ్రిప్ పనులు, మొక్కల పంపిణీ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు వల్ల 4వ సంవత్సరము నుంచి ఎకరానికి లక్షకు పైగా ఆదాయం వస్తుందని, నాటిన ఆయిల్ పామ్ మొక్కను 3 నుండి 4 సంవత్సరాలు కాపాడుకుంటే 30 సంవత్సరాల పాటు మన కుటుంబానికి జీవనోపాధి కల్పిస్తూ ఆయిల్ పామ్ సాగు తోడ్పాటు నిస్తుందని, కోతుల బెడద, ఇతర జంతువుల నుండి ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు కోసం ఎకరానికి ప్రభుత్వం అందించే సబ్సిడీ, అంతర్ పంటలకు ప్రభుత్వ సహాయం, అంతర్ పంటల ద్వారా వచ్చే ఆదాయం, 4వ సంవత్సరం నుంచి వచ్చే ఆయిల్ పామ్ ఆదాయం వివరాలతో కూడిన కరపత్రాలను తయారు చేసి విస్తతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు వివరాల నమోదు కోసం ప్రభుత్వం రూపొందించిన మొబైల్ యాప్ పని తీరు వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా వ్యవసాయ అధికారి, విజయ భాస్కర్, డిఆర్‌డిఓ పురుషోత్తం, జెడ్పి సిఈఓ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారులు ఏఓలు ఏఈఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పనులు పకడ్బందీగా చేపట్టాలి

గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సంబంధించి ఫీల్డ్ ధవీకరణ పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 పై మంగళవారం ప్రగతి భవన్ లో మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 4 అంశాలను ఉత్తమంగా అమలు చేస్తున్న గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బందాల , వీటిని పరిశీలించేందుకు జూలై మాసంలో వచ్చే అవకాశం ఉందని, గ్రామాలలో తనిఖీలు నిర్వహించి లోపాలు ఉంటే సరిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు జిల్లాలోని గ్రామాలలో స్వీయ అంచనా ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో చేసిన పనుల వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడు విభాగాలుగా గ్రామాలను విభజించిందని, రెండు వేల కంటే తక్కువ ఇల్లు ఉన్న గ్రామాలు, 2 వేలు నుంచి 5 వేల ఇండ్లు ఉన్న గ్రామాలు, 5 వేలకు పైగా ఇండ్లు ఉన్న గ్రామాలుగా విభజించిందని అన్నారు. మండల స్థాయిలో ప్రతి విభాగం నుంచి మొదటి 5 గ్రామాలను ఎంపిక చేసి జిల్లాకు ప్రతిపాదించాలని అన్నారు. అదే రీతిలో జిల్లా స్థాయి గ్రామాలను రాష్ట్రానికి, రాష్ట్రంలో ఎంపిక చేసిన ఉత్తమ గ్రామాలను కేంద్రానికి పురస్కారాల కోసం ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఓడిఎఫ్ ప్లస్ అంశంపై నిర్వహించిన శిక్షణ వీడియోను ప్రతి గ్రామంలో కనీసం 6 మంది అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న సామూహిక మరుగుదొడ్లు కమ్యూనిటీ సోప్ పిట్స్, కిచెన్ గార్డెన్ నువ్వంటే అంశాలపై డిఆర్డిఓ వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లు లేని చోట నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలం నుంచి మూడు నుండి ఐదు వరకు ఉత్తమ గ్రామపంచాయతీలో ప్రతిపాదనలు సమర్పించాలని, జిల్లా నుంచి మొత్తం 15 గ్రామ పంచాయతీలలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, 11 మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చేపల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్



నవతెలంగాణ-భూపాలపల్లి

వేసవిలో చేపల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల అధిక ఉష్ణోగ్రత కారణంగా, జిల్లాలో పలు చోట్ల చిట్యాల మండలం వోడితల గ్రామం, గణపురం మండలం కొండపూర్ గ్రామ చెరువుల్లో చేపలు మృతి చెందడం జరిగిందన్నారు. ఇందుకు వాతావరణంలోని మార్పులే కారణమన్నారు. మత్స్యకారులు సంఘాలకు, సభ్యులకు ఇప్పటికే అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. సంఘం పరిధిలో గల చెరువులు, కుంటలు నీటి మట్టం తగ్గితే త్వరగా చేపలు పట్టుబడి చేసుకోవాలని, 2022- 23కుగాను లీజు(చెరువు రకం) మత్స్యశాఖకు చెల్లించి చేపలు పట్టు బడి చేయాలన్నారు. జిల్లాలో అధిక శాతం వర్షాధార నీటి మీద ఆధారపడే చెరువులు కుంటలు ఉన్నాయన్నారు. అధికారుల సూచనలు పాటించి ఆర్థిక నష్టం జరగకుండా చూసుకోవాలి అన్నారు. జిల్లావ్యాప్తంగా మత్స్య శాఖ సంఘం పరిధి 835 చెరువులు , కుంటలు ఉన్నాయన్నారు. చెరువు లోని నీటి నాణ్యత, లోతు, విస్తీర్ణం మరియు చేపల కదలికలు ప్రతి రోజు గమనిస్తూ ఉండాలి. చెరువులోని కొన్ని చేపలను మచ్చుకు పట్టి వాటి పెరుగుదల, రంగు, తోక మరియు రెక్కల స్వభావము, మొప్పెల రంగు, పై జిగురును, లక్షణాలను నిశితంగా పరిశీలించాలన్నారు. తేడాలు గమనించి జిల్లా మత్స్య శాఖా అధికారి సలహాలు సూచనలు తీసుకొని నియంత్రణ చర్యలు సత్వరమే చేపట్టాలన్నారు. చేపల్లో ప్రాణవాయువు కొరత ఉంటే చెరువులో నీరు పెట్టటం, అది సాధ్యం కాని పక్షంలో పెద్దగా పెరిగిన చేపలను పట్టి అమ్మి వేసుకోవాలన్నారు. కానీ మత్స్యకారులు చేపలు మార్కెట్ సైజు రాలేదనో లేదా మార్కెట్లో రేట్లు తక్కువున్నయనో, ఐస్ దొరకకపోవటం, తదితర కారణాల వల్ల నిర్లక్ష్యం చేస్తూ ఉంటారన్నారు. చెరువులోని నీటి నాణ్యత తగ్గిపోయినప్పుడు సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల వరకు చెరువులో చల్లిన తరువాత, నీటి నాణ్యత పెరగడమే కాకుండా ప్రాణవాయువు శాతం పెరిగి ఉదజని సూచికను అదుపులో ఉంచుతుందన్నారు. చెరువులోని కలుపు మొక్కలని ఎప్పటి కప్పుడు తగ్గిస్తూ ఉండాలన్నారు. దుండగులు ఎవరైనా విషం కలిపినా కర్పూ జాతి చేపలే కాకుండా కొర్రమట్ట (మర్రల్), మార్పు, జెల్లలు, మొ?తక్కువ ఆక్సిజన్ ను తట్టుకునే చేపలు మరియు కప్పలు, నీటి పాములు కూడా చనిపోతాయని, అటువంటి అనుమానాలు నిజమా కాదా నిర్ధారణ చేసు కోవడం చాల అవసరం అన్నారు. వ్యాధితో చేపలు చనిపోయినప్పుడు వెంటనే చని పోయిన చేపలను తొలగించి చెరువుకు దూరంగా కాల్చివేయాలి అన్నారు. లేదంటే గోతి తీసి అందులో పూడ్చి వెయ్యాలన్నారు. వెంటనే సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 మోతాదులో చల్లాలన్నారు. ఇంకా అదుపులోకి రాకుంటే నీటి నాణ్యత పెంచే రసాయనాలు అధికారుల సూచనల మేరకు చెరువులో చల్లాలన్నారు. అయినా ఎలాంటి మార్పు లేకపోతే అంటి బయాటిక్ మందులను సూచించిన మోతాదులో మేతతో పాటు కలిపి ఇవ్వాలి అన్నారు. ప్రాణవాయువు పెంచుకోవడానికి చెరువులోని నీటిని మోటార్ల ద్వారా రీసైక్లింగ్ చేసుకున్న ఎడల విష వాయువులు తగ్గి ప్రాణవాయువు శాతం పెరుగుతుందన్నారు.



ఇంటర్ ఫలితాలలో మైనార్టీ కళాశాల ప్రభంజనం

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇంటర్ ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న మైనార్టీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ మొదటి విభాగంలో వి సమిత్ 980/1000, సిహెచ్ స్నాహిత్ 978/1000, ఎం. శైలేంద్ర కుమార్ 976/1000, వినోద్ కుమార్ 970/1000, బైపీసీ విభాగంలో తోట సాయి 954/1000, ఎండి. జమాలుద్దీన్ 952/1000 ఎస్ కె మసూద్ 941/1000 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో బాసిక రాజ్ కుమార్ 457/ 470, బొచ్చు సాత్విక్ 446/470, ఇష్టాన్ బేగ్ 439/470, అబ్దుల్ ఫైసల్ 438/470 మార్కులు సాధించారు. ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ టి వెంకటేశ్వర్లు అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ములుగు జిల్లాకు మొదటి స్థానం

జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ములుగు జిల్లా మొదటి స్థానం నిలిచిందని జిల్లా కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 85శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో టాప్‌లో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు 100 శాతం మార్కులతో విజయం సాధించారని వివరించారు. జిల్లాలో మొత్తం ఇంటర్మీడియట్ కళాశాల వారిగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మంగపేట జూనియర్ కళాశాల విద్యార్థి 982 మార్కులు సాధించే మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు డిఐఓ వెంకటేశ్వర్లను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపకులను తల్లిదండ్రుల కషి వల్ల ఫలితాలు సాధించామని వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ సమీకత భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ జిల్లాకు రానున్నట్లు తెలిపారు. పనులు వేగవంతంగా ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాట్ల కోసం భూమి కేటాయించామని, సంబంధిత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బూస్టర్ టవర్ వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. బండారుపల్లి శివారులో మినీ స్టేడియం పక్కన గిరిజన మహిళా డిగ్రీ కళాశాల కోసం 10 ఎకరాల భూమి గుర్తించమన్నారు. అదే ఏరియాలో ప్రాంతీయ రవాణా కార్యాలయం కార్మిక భవనం సేవాలాల్ భవనం నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.భూమి కేటాయించమని వివరించారు. జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 125 పాఠశాలలకు గాను 106 పనులు పూర్తి చేశామన్నారు. మిగతా పనులు ఈనెల చివరికల్లా పూర్తి చేస్తామని అన్నారు. గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు పూసూర్ జాకారం, వెంకటాపూర్, ముప్పనపల్లి, ఏరియాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో ఆర్‌అండ్‌బి, ట్రైబల్ వెల్ఫేర్, పీఆర్ ద్వారా మంజూరైన రోడ్ల పనులు రెండు వారాల్లో పూర్తి చేస్తామని అన్నారు. త్వరలో ములుగు కలెక్టరేట్ కార్యాలయం ముందు మూడున్నర ఎకరాల్లో మోడల్ బస్టాండ్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మేడారం జాతరలో ఇంకా మూడు నీళ్ల ట్యాంకులు కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన మేడారం లో పనులు ప్రారంభించబోతున్నమన్నారు. ప్రతి మంగళవారం మహిళల ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో ప్రతిమ హాస్పిటల్ వారిచే క్యాన్సర్ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. మంగపేట లో రెవిన్యూ గెస్ట్ హౌస్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా కేంద్రంలో రేడియాలజీ ల్యాబ్ ప్రారంభం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రక్కన ప్రాంతీయ రవాణా కార్యాలయం ప్రారంభించమని తెలిపారు.ఈ సమావేశంలో డిఐఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి రఫీక్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే సీతక్క



నవతెలగాణ - ములుగు

జూనియర్,ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రములో 12 రోజులుగా జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శిలను పర్మినెంట్ చేయాలని కోరుతూ చేస్తున్న నిరువదిక సమ్మెకు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉద్యోగ కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయకపోవడం బాధాకరమన్నారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత, గ్రామాల అభివద్ధి వంటి అంశాల్లో తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు అవార్డులు వస్తున్నాయని జబ్బలు కొట్టుకుంటున్న ప్రభుత్వం అందులో కీలక పాత్ర వహిస్తున్న ప్రొబేషనరీ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. గ్రామాల్లో జరిగే అభివద్ధి పనులైన నర్సరీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, పల్లె ప్రకతి వనాలు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, కిచెన్ గార్డెన్ లతోపాటు పల్లె ప్రగతి, హరితహారం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలులో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర క్రియాశీలం అని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయితీ కార్యదర్శి లను పర్మినెంట్ చేయాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

అదనపు కలెక్టర్ దివాకర



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో హరితహారం కింద నాటిన మొక్కల సంరక్షణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని జాతీయ రహదారులకు ఇరువైపులా నాటిన మల్టీ లేయర్ మొక్కలను సంరక్షణ పై అదనపు కలెక్టర్ ప్రగతి భవన్ లో సంబంధిత అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్గా వాటరింగ్ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రేగొండ నుంచి మహాదేవపూర్ వరకు ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా 60 కిలో మీటర్ల మేర నాటిన మల్టీ లేయర్ ప్లాంటేషన్ మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన మొక్కల స్థానంలో నూతన మొక్కలు నాటాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా రేగొండ గన్ పూర్ భూపాలపల్లి కాటారం మహాదేపూర్ మండలాలలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జూన్ మాసంలో సమీకత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాకు వచ్చే రహదారులకు ఇరువైపులా ఆకర్షణీయంగా పచ్చదనం కనబడే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణ బాధ్యతను సింగరేణి అధికారులు ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులు సిబ్బంది సంయుక్తంగా చేపట్టాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వీలైనంత ఎక్కువ మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ పురుషోత్తం, డిప్యూటీ జెడ్పి సీఈఓ రఘువరన్, సింగరేణి హార్టికల్చర్ అధికారులు కరుణ, మాధవ్, ఎంపీడీవోలు ఏపీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పేదల ఇండ్ల స్థలాల పోరాటంపై దుష్ప్రచారాన్ని ఖండించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకున్న పేదల ఇళ్ల స్థలాల పోరాటంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో కంపేట రాజయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మూడు నెలలుగా జిల్లా కేంద్రంలో సొంత ఇల్లు లేని వేలాదిమంది పేదలు ఇళ్ల స్థలాల పోరాటం ఉదతంగా కొనసాగుతుందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పట్టాలేని వాళ్లకు పట్టాలివ్వాలని, ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని పెట్రోలు ,గ్యాస్ ధరలు తగ్గించాలని, అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని,సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలని,తదితర సమస్యలకు మూల కారణమైన కేంద్ర బీజేపీ విధానాలపై ప్రజల పక్షాన సీపీఐ(ఎం), వామపక్షాలు పోరాడుతున్నాయన్నారు. పేదల కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్న కమ్యూనిస్టుల నిజాయితీని దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. వేలమంది నిరుపేదలు అనేక కష్టాలకు ఇళ్ల జాగ కోసం చేస్తున్న పోరాటాన్ని బలపరచాల్సిందిపోయి పేదలను అవమానించడం తగదన్నారు. పేదలు నివసిస్తున్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్దీకరణ చేస్తుందన్న నమ్మకంతో పోరాటాన్ని పట్టుదలగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ న్యాయమైన పోరాటానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చెన్నూరు రమేష్, పోలము రాజేందర్ జిల్లా నాయకులు పెలిశెట్టి రాజయ్య, సకినాల మల్లయ్య ,గుర్రం దేవేందర్ ,ఏ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ట్రెంచ్ పనులను అడ్డుకున్న పోడు రైతులు

నవతెలంగాణ -మహాముత్తారం



మండలంలోని పెగడపల్లి రేంజ్, గ్రామంలో మంగళవారం అటవీ శాఖ అధికారులు ట్రెంచ్ తీసేందుకు రాగా విషయం తెలుసుకున్నపెగడపల్లి గ్రామానికి చెందిన పోడు రైతులు మాకు ఉన్న పోడు మీరు ఆక్రమించుకుంటే మా పరిస్థితి ఏంటని అధికారులను రైతులు అడ్డుకున్నారు. దాంతో అటవీశాఖ అధికారులు, పోడు రైతుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మాకు ఉన్నటు మ్యాపు ఆధారంగా 25 హెక్టర్ల భూమిలో ఎలాగైనా ట్రెంచ్ తీయాలని పై అధికారుల ఆదేశాల మేరకే మేము ట్రెంచ్ తీయడానికి వచ్చామన్నారు. రైతులు మాత్రం ట్రెంచ్ మీరు గనుక తీస్తే ఎలాగైనా అడ్డుకుంటామని, మేము కేసులతో భయపడేది లేదని రైతులు అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి 100 నుండి 150 ఎకరాలలు మాత్రమే పోడు ఉందని దానిలో మీరు ట్రెంచ్ తీస్తే ఊరు కునేది లేదని అధికారులకు రైతులు చెప్పి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎండి లయక్ హుస్సేన్, రేంజ్ సిబ్బంది, పోడు రైతులు పాల్గొన్నారు.

తవ్వకాల్లో బయటపడ్డ నాగ దేవత విగ్రహాలు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని ధర్మ రావు పేట గ్రామంలో పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం పిల్లర్‌ల కోసం గుంతలు తవ్వుతుండగా మంగళవారం నాగ దేవత మూర్తుల విగ్రహాలు బయటపడినట్లు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ తెలిపారు. కాకతీయుల నాటి విగ్రహాలు బయటపడడంతో గ్రామను లందరూ తండోపతండాలుగా వచ్చి పరిశీలిస్తున్నారు.

సంక్షిప్త వార్తలు.............



సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఔదార్యం

నవతెలంగాణ - ములుగు

చిన్నతనంలోనే మానసికస్థితి కోల్పోయి కాళ్ళు, చేతులు పడిపోయి అంగవైకల్యంతో బాధపడుతున్న యువతికి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ చేయూతనం దించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక సునీత రవీందర్ దంపతుల కూతురు రజిత చిన్నతనంలోనే మతిస్థిమితం కోల్పోయి మంచానికే పరిమితమై ఉంటుందని, ఆమె బాగోగులు తల్లి చూసుకుంటుందని, తీవ్ర అనారోగ్యంతో అవస్థలు పడుతుందని తెలుసుకుని ఆమె స్పందించి మంగళవారం వెళ్ళి బాధితులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5200 విలువైన పరుపు అందించింది. వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదనే కృత నిశ్చయం కలిగి ఉండాలని అన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ , ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదల అండగా పుట్ట లింగమ్మ ట్రస్ట్

నవతెలంగాణ- కాటారం

నిరుపేదల అండగా పుట్ట లింగమ్మ ట్రస్ట్ పనిచేస్తుందని మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. కాటారం మండలంలోని పోతులవాయి గ్రామానికి చెందిన అంకుస్ గత కొన్ని రోజులుగా ఒంటికాళ్లతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తోట జనార్ధన్, నాయిని శ్రీనివాస్ ద్వారా పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంకుస్ కు వీల్ చైర్ అందించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్, ఎంపీటీసీ బాసాని రవి, దబ్బెట రాజేష్, దెబ్బేట స్వామి, జోడు శ్రీనివాస్, మండల లక్ష్మారెడ్డి, ఊర వెంకటేశ్వరరావు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యుర్ గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి రాంరెడ్డి, దరావత్ కిషన్ అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చుల పాలయ్యారు. ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తులు చేసుకోగా మంజూరైన రూ.60వేలు, రూ.28వేల చెక్కులను మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు సిద్ధి లింగమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు చంద్రకళ, సర్పంచ్ లు అడ్డురి కుమార స్వామి, అక్కల రాజేశ్వరి, యడండ్ల రామన్న యాదవ్, సుమన్, రమేష్, గట్టయ్య, రాజు, మహేందర్, శంకర్, శేఖర్, నరేశ్ పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన తాంద్ర అఖిల ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చుల పాలయింది. ముఖ్యమంత్రి సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజురైన రూ.21 వేల చెక్కును మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు,ఎంపిపి మల్హర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు బాధితురాలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, ప్రభాకర్, మొగిలి, రాజయ్య, వెంకట స్వామి, రాజా సమ్మయ్య, సాత్విక్, లజర్ పాల్గొన్నారు.



బాధితులకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలోని దోమల కొమురయ్య, జాగరి ఎర్రయ్య, దుంద్ర ఓదేలు అనే నిరుపేదల కుటుంబాలకు చెందిన ఇండ్ల పైకప్పులు ఇటీవల ఆకాలంగా వీచిన గాలి దుమారంతో దెబ్బతిన్నాయి. విషయం తెలుసుకున్న మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జెడ్పి చైర్మన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షిని ఆదేశాల మేరకు మంగళవారం బాధిత కుటుంబాలను సర్పంచ్ అక్కల రాజేశ్వరి కత్తెరసాలతో సందర్శించారు. అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుందని ఆర్థికసాయం అందజేసి చేయుతనిచ్చారు.ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ డైరెక్టర్ బోయిని రాజయ్య యాదవ్, తాజోద్దీన్, అబ్బనవేన అశోక్, సమ్మిరెడ్డి, దేవేందర్, మల్లేష్, రాజబాబు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - కాటారం

మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రెడ్డి గాండ్ల కమ్యూనిటీ హాల్ కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మంథని నియోజకవర్గంలో తమ అభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీధర్ బాబుకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తేప్పల దేవేందర్ రెడ్డి, సిహెచ్ తిరుపతిరెడ్డి, కంకణాల రాజిరెడ్డి, టి నరేష్, జి శివ సాయి కృష్ణ, శివారెడ్డి, లచ్చిరెడ్డి, సంపత్ రెడ్డి, రమేష్ రెడ్డి, రెడ్డి గాండ్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ



2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

బుధవారం 10 మే 2023

రైతాంగానికి అండగా తెలంగాణ ప్రభుత్వం

నవతెలంగాణ-మహాదేవపూర్

రైతాంగానికి అండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ అన్నారు. మంగళవారం మండలంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మహాదేవపూర్ బెగులురు, సూరారం, అంబట్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలు రైతాంగాన్ని అతలాకుతలం చేస్తుంటే, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు రూ.10వేల పరిహారాన్ని సీఎం ప్రకటించారని తెలిపారు. ధాన్యం తడిసిపోయి మొలకెత్తుతుంటే, దాన్ని కూడా కొనుగోలు చేస్తామని ప్రకటించారని తెలిపారు. మిల్లర్ల వద్ద ఎలాంటి సమస్య వచ్చినా తమ



దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని, రైతులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమతమనోహర్, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ గుడాల అరుణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, పలిమెల మండలఅధ్యక్షులు జవ్వాజి తిరుపతి, ఎంపీటీసీలు చల్ల పద్మ ఓదెలు యాదవ్, బిసుల జయశ్రీ, సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు ఇబ్రహీం, తోట సుధాకర్, సమ్మయ్య, తిరుపతిరెడ్డి, సీఈఓ రాజబాబు, పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆలిం ఖాన్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జి దబ్బేట రవీందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కూరతోట రాకేష్, యూత్ అధ్యక్షులు రేవెల్లి రాజశేఖర్ నాయకులు మెరుగు లక్ష్మణ్, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-వెంకటాపురం



ఏజన్సీ మహిళలు సామాజిక వైద్యశాలలో వైద్యులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ సూచించారు. మంగళవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రక్త పరీక్షా కేంద్రం, ప్రభుత్వ వైద్యశా లలో ఓపి, ఇన్ పేషెంట్ వివరాలు వైద్యులను ఆడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య శాల్లో రోగులకు అందిస్తున్న చికిత్స, అందుబాటులో ఉన్న మందుల వివరాలను ఆడిగీ తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రాల్లో టెస్టులకు సంబంధించిన కిట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబందిత రిజిస్టర్ లు పరిశీలించారు. పాము, కుక్క కాటుకు అత్యవసర వైద్యాలకు సంబంధించిన ఇంజెక్షన్ లు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అందిస్తున్న ఇన్ పేషేంట్, ఓపి సేవల వివరాలు తప్పనిసరిగా రికార్డు ల్లో పొందుపరచాలని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించిన హాజరు పట్టిక పరిశీలించారు. వైద్య శాలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సూపర్ డెంట్ సురేష్‌కుమార్‌ను అడిగి తెలు సుకున్నారు. ఏజెన్సీ వైద్యశాలలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో విద్యాది కారి,స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో ఉన్న మందుల నిల్వ లకు సంబందించిన రికార్డులను పరిశీలించారు.

ఉపాధి హామీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ - ములుగు



కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని క్రమ క్రమంగా నిర్వీర్యం చేస్తూ రాబోయే రోజుల్లో ఈ పథకాన్ని ఎత్తివేసే విధంగా ప్రయత్నాలు చేస్తుందని, ఉపాధి హామీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ తెలిపారు. మంగళవారం బండారుపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి వారిని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం చేసిన పనులకు ఇంకా డబ్బులు రాలేదని,ఇపుడు పని చేసే క్రమంలో అనేక రకాలుగా షరతులు,పని వేళలో మార్పులు,పని చేసే క్రమంలో హాజరు విధానం,మౌళిక సదుపాయాల కూడా తీసివేసారని ఉపాధి హామీ కూలీలు వాపోయారు. అనంతరం గోవింద్‌నాయక్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు కూలీలకు సరైన సమయంలోనే డబ్బులు చెల్లించేవని, అనేక రకాల మౌలిక వసతులు కల్పించేవని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ఎలాగైనా కేంద్ర ప్రభుత్వం కన్ను విప్పు కలిగే విధంగా ఉపాధి హామీని కాపాడుకోవడానికి ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు,రైతు కోఆర్డినేటర్ సముద్రాల వేంకటేశ్వర్లు(తిరుపతి),నేలుట్ల సురేష్,బుద్దే కిరణ్,గట్టు కిరణ్,కొమ్మ రాజు బిక్షపతి,సల్లూరి పూర్ణ చారీ,ముద్దం శ్రీను,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర గిరి సంతోష్ తో కలిసి ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు అందజేశారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన, ఇటీవల ఏటూర్ నాగారం మండలం జీడి వాగు వద్ద ఏటూర్ నాగారం సెకండ్ ఎస్ఐతో పాటు మృతిచెందిన చెట్టుపల్లి రాజు కుటుంబాన్ని మంగళవారం ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. రాజు కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బట్టు చిన్న లక్ష్మయ్య కుమారుడు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గంగారం గ్రామంలో మాజీ ఎంపీపీ శ్రీదేవి వాళ్ల మామా మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, కామారం సర్పంచ్ రేగ కళ్యాణి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, పిఎసిఎస్ డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఆబిద్ హుస్సేన్, యూత్ అధ్యక్షులు కోడి సతీష్, మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, నాయకులు పులి రవి గౌడ్, పల్నాటి సత్యం, చిరంజీవి, మర్రి లక్ష్మయ్య, పుల్లూరి నాగార్జున్, సాయిరి లక్ష్మీనరసయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిందేశ్వర ప్రసాద్ విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -మహాముత్తారం



బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్పర్సన్ పుట్ట మధుకర్ జన్మదినం సందర్భంగా భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ ఆదేశాల మేరకు మహ ముత్తారం మండలంలో పార్టీ కుటుంబ సభ్యులు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మన్యశ్రీ బిందెశ్వర ప్రసాద్ మండల్ విగ్రహావిష్కరణ మహెూత్సవం, బహిరంగ సభకు మండల కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గోడ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, కాలేశ్వరం దేవాలయ డైరెక్టర్ మెండ వెంకటస్వామి, ఎంపిటిసి శ్రీపతి సురేష్. కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ రాధారపు స్వామి, మండల ప్రధాన కార్యదర్శి జడి రాజబాపు, మండల ఉపాధ్యక్షుడు అంబల రాజబాపు, వజనపెల్లి గ్రామశాఖ అధ్యక్షులు రామన్న, మినజిపేట గ్రామ శాఖ అధ్యక్షులు ముడెత్తుల రవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎర్నేని చిన్న నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.



48 గంటల్లో బాధితుడికి పోన్ అప్పగింత

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా ఇల్లంత కుంట దేవాలయంలో హనుమా న్ మా ధారణ రాత్రి జాగారం సమయంలో నారాయణపూర్ గ్రామం వెంకటాపూర్ మండలానికి చెందిన మేకల రవి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈనెల 6న వెంకటాపూర్ పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్పందించిన ఎస్సై తాజుద్దీన్, సీఐ మేకల రంజిత్ కుమార్‌కు, ఎస్పీ కి తెలిపారు. వారి ఆదేశానుసారం జిల్లా ఐటీ కోర్ టీంకు ఫిర్యాదు బదిలీ చేయగా 48 గంటల్లోగా చేధించి బాధితునికి సీఐ రంజిత్ కుమార్ చేతుల మీదగా ఫిర్యాదు దారుడికి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను మంగళవారం అప్పగించారు. కాగా సీఐ, ఎస్ఐ, ఐటీ కోర్ టీం కానిస్టేబుల్స్ జహురుద్దీన్, రాజేంద్రప్రసాద్,రహీం, సిహెచ్ మానస, డి దివ్యవాణిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ మేకల రంజిత్ కుమార్, ఎస్ఐ వెంకటాపూర్ తాజుద్దీన్, ఐటీ కోర్ టీం కానిస్టేబుల్ జహురుద్దీన్ పాల్గొన్నారు.

నర్సరీలో మొక్కలను బతికించాలి : ఏపీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా పెంచుతున్న మొక్కలకు ఉదయం సాయంత్రం నీటిని పట్టి బతికించాలని ఉపాది ఏపీవో గిరి హరీష్ సూచించారు. మంగళవారం మండలంలోని తాడిచర్లలో ఫిష్ బ్రీడింగ్ పనులను సందర్శించి కూలీలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారుఅలాగే ఎడ్లపల్లి, కొయ్యూరు, రుద్రారం గ్రామాల్లో నర్సరీలను సందర్శించి ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన వన సేవకులకు నర్సరీలోని మొక్కలకు ఉదయం మరియు సాయంత్రం వాటరింగ్ చేయాలని ఆదేశించారు. ఎత్తుగా ఉన్న మొక్కల్ని షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ పంతగాని రాజేందర్, మాచర్ల రవిశంకర్, మెడగాని రాజయ్య పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ ప్రకాష్ రావు సూచించారు. మంగళవారం మండలంలోని కొండంపేట, చిగురుపల్లి, పాత రుద్రారం గ్రామాల్లో తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారా కల్పిస్తుందన్నారు. ప్యాడి క్లీనర్స్ లేదా ఇతర పద్దతుల ద్వారా తూర్పల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయటం జరుగతుందన్నారు.పేమెంట్ విషయంలో రైతులు తప్పని సరిగా ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ అనుసంధానం చేస్కొని ఉంటేనే ఓటిపి ద్వారా కొనుగొలు చేయటం చేయటం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, సర్పంచ్‌లు అడ్డురి కుమార స్వామి,ధనలక్ష్మి, సింగిల్ విండో డైరెక్టర్లు సంగ్గేం రమేష్, బొమ్మ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆశాజనకంగా ఇంటర్ ఫలితాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిధి జంగిడిపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఈ సంవత్సరం ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరీక్షల ఫలితాల్లో మోడల్ పాఠశాల వెనుకబడింది. పాఠశాలలోని ప్రథమ సంవత్సరంలో ఎంపిసి, బైపీసి, సిఇసి గ్రుపుల్లో మొత్తం 62మంది విద్యార్థులు విద్యానభ్యసించగా 26 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులై 42 శాతం సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 69మంది విద్యార్థులు విద్యానభ్యసించగా 39 మంది ఉత్తీర్ణులై 57 శాతం సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో పి జ్యోతి 416, బైపిసిలో కె సాత్విక 357, సిఈసిలో పున్న చందర్ 351 సాధించారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో ఎంపిసిలో జె మహేశ్వరి 883, బైపిసీలో పున్న చందర్ 963, సిఈసీలో జె అజయ్ 827 సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్స్ పాల్ ధూడ వెంకటేశ్వర్లు తెలిపారు.

తాడిచెర్ల కళాశాలలో తగ్గిన ఉత్తీర్ణత

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రిజల్ట్ గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత పడిపోయింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 64 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 30 మంది ఉత్తీర్ణులై 46శాతం సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో మొత్తం విద్యా ర్థులు 60మంది పరీక్షకు హాజరు కాగా 39మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 65 శాతం సాధించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో దివ్యశ్రీ 891, బైపిసి ద్వితీ య సంవత్సరంలో తేజ 740, సిఈసిలో సిరివెన్నెల 646, ఎంపిసి ప్రథమ సంవత్సరంలో బి.లక్ష్మీ 393, బైపిసిలో నమిత 377, సిఈసీలో రమ 288 సాధించి కాలేజి టాపర్లుగా నిలిసినట్లుగా కళాశాల ప్రిన్స్ పాల్ దేవరాజ్ తెలిపారు.

తీన్మార్ టీం సభ్యులకు దేహశుద్ధి చేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో పంచాయితీ కార్యదర్శిల సమ్మెలో భాగంగా సంఘీభావం తెలపడానికి వచ్చిన తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు బీఆర్ఎస్‌పై, పార్టీ



నాయకులపై అణిచిత వ్యాఖ్యలు చేసినందుకు తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, యూత్ ములుగు జిల్లా కో ఆర్డినేటర్ కొగిల మహేష్ మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం ముందు చితకబాదారు. ఈ ఘటనలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు సాగర్, రాజుయాదవ్, చిట్టిమల్ల సమ్మయ్య, గుడివాడ శ్రీహరి, భూక్య అమరాసింగ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు సత్ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ నరసయ్య తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 31.2శాతం,ఒకేషనల్ విభాగంలో 70 శాతంమంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో (ఎంపిసి విభాగం)లో అస్రా బాను 947మార్కులు, అనీష 832 మార్కులు, బైపిసి విభాగంలో ముక్తి 940, సీఈసీలో తనుజ్ 756,హెచ్ఈసీలో స్నేహబేరాయి 610 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఒకేషనల్ లో ఎంపిహెచ్ డబ్ల్యు విభాగంలో పూజ 872 సాధించినట్లు వివరించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎండి సానియా 393, బైపీసీలో సుమేర ఐనం 387, సాధించినట్లు తెలిపారు. సీఈసీలో కీర్తన 239,హెచ్ ఈ సీ లో కీర్త చైతన్య 289, జనరల్ 21శాతం, ఒకేషనల్ విభాగంలో 70శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు రమేష్ ప్రసాద్ విజయరామరావు సిబ్బంది అభినందించారు.



మహర్షి కళాశాలల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ఇంటర్ బోర్డు మంగళవారం విడుదల చేసిన మార్చి 2023 ఇంటర్ ఫలితాలలో మహర్షి కళాశాల విద్యార్థులు మంచి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారి కొందరి మార్కులు విడుదల చేశారు. మొహ్మద్ ఉమ్మ కుల్సుమ్ 943/1000 బైపిసి, హాల్ టికెట్ నెంబర్ 2363200370, మహమ్మద్ అర్షియా 928/1000 బైపిసి, హాల్ టికెట్ నెంబర్ 2363200103, గిరిబోయిన సుస్మిత 816/1000 సిఈసి, హాల్ టికెట్ నెంబర్ 2363200622, పుట్ట మహేష్ చంద్ర 711/1000 ఎంపీసీ, హాల్ టికెట్ నెంబర్ 2363200364, మంచి ఫలితాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం సంజయ్ కుమార్ అభినందించారు. మారుమూల ప్రాంతంలో మమ్ములను నమ్మి విద్యార్థులను పంపించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు యాజమాన్యం అభినందనలు తెలిపింది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

జర్నలిస్టు, రాజు పై దాడి అమానుషం.

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలంలో ఆంధ్రప్రభ, దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ అయిన రాజుపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం అమానుషమని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్ మంగళవారం పేర్కొన్నారు. రాజు పైన గిట్టని వ్యక్తులు దాడి చేసి గాయపరచడం పత్రికా స్వేచ్ఛకు తీరని కలంకమన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సినబాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ 2023 ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు. 985/1000 మార్కులతో మామిడి శ్రీహర్ష ఎంపీసీ, కన్నెబోయిన కిరణ్మయి బిపిసి 966/1000, అజ్మీర కళ్యాణి ఎంఈసి 931/1000. ప్రథమ సంవత్సరం ఫలితాలలో సాధనవేని ఉదయ్ కిరణ్ 443/470, చెలుకాని శ్రీజ 430/470 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ ప్రకటనలో తెలియజేశారు. మొత్తం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 57కి 36మంది 63.15శాతం ఉత్తీర్ణతతో సెకండ్ ఇయర్ విద్యార్థులు 96మందికి 76, 79.1శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



గిరిజన బాలుర కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కాటారం

ఈ సంవత్సరం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో కాటారం బాలుల గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎంపీసీ రెండవ సంవత్సరం విద్యార్థి ఏ సిద్ధార్థ 1000 మార్కులకు గాను 895 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. బైపిసి విద్యార్థి ఏం సతీష్ 1000 మార్కులకు గాను 894 మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 66% ఉత్తిన సాధించగా 16 మంది విద్యార్థులకు 700 పైగా మార్కులు వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులను అధ్యాపకులు ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాస్ అభినందించారు..



అశ్రాభానుకు పలువురి అభినందన

నవతెలంగాణ-మహదేవపూర్

ఆర్థిక పరిస్థితులు అరకొరగా ఉన్నప్పటికీ పట్టుదలతో చదువుకొని మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అధ్యాపకుల సహాయంతో భూపాలపల్లి జిల్లాలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 947/1000 మార్కులు సాధించి మూడవ ర్యాంకు సాధించిన కాళేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ మునీర్ కూతురు అశ్రాభాను గ్రామ సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, ఎంపిటిసి మమతా నాగరాజు, గ్రామస్తులు మంగళవారంఅభినందించారు.

విద్యార్థులకు ఎమ్మార్పీఎస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

ఉత్తమ మార్కులతో పాస్ అయిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు మోతేసాంబయ్య శుభాకాంక్షాలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందకుండా లక్ష్యంతో సప్లమెంటరీ పరీక్షలకు సన్నద్ధమై అధిక మార్కులతో పాస్ కావాలని అకాంక్షించారు. పరీక్షల్లో పాస్ ఫెయిల్‌సహజం అని,కష్టపడి చదివి కన్నతల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారి శ్రీనివాస్ హాజరై ఆయిల్‌ఫామ్ పంట సాగులో మెలకువలు రైతులకు వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవడం వల్ల మొక్కలను ఒక్కసారి నాటితే 40ఏళ్ల ఆదాయం చేకూరుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, సర్పంచ్ శాఖమూరి చిరంజీవి, ఎంపీటీసీ బోడ భారతి, రైతుబంధు జిల్లా సమితి పూర్ణచందర్ రావు, మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ వెంకటరెడ్డి, గ్రామ కోఆర్డినేటర్లు నామాల రవి, కర్ర కష్టారెడ్డి, డివిజన్ ఉద్యాన అధికారి జ్యో తి, ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ కుమార్, తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.







ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదల

నవతెలంగాణ-వరంగల్

మంగళ వారం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలు వెలువడినాయి. జిల్లాలో ద్వితీయ సంవత్సరము జనరల్ కోర్సులు మొత్తం 5729 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 3358 మంది విద్యార్థులు ఉత్తీర్ణత శాతం 58 శాతం అయినట్లు వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి కాకా మాధవరావు ప్రకటన తెలియజేశారు. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 521 మంది హాజరు కాగా385మందిఉత్తీర్ణులైనారు. 64శాతం ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో మొత్తం విద్యార్థులు 5611 మంది హాజరు కాగా 2851 మంది ఉత్తీర్ణులైనారు. ఉత్తీర్ణత శాతం 50 శాతం ఒకేషనల్ విభాగము 656 మంది విద్యా ర్థులు హాజరు కాగా 471 మంది ఉత్తీర్ణులయ్యారు ఉత్తీర్ణత శాతం 56శాతం సాధించారని తెలిపారు.

ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగెం

మండలంలోని ప్రభుత్వ భూములను వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎల్గూర్ రంగంపేటలో సర్వే నంబర్ 648లో గల 55 ఎకరాల విస్తీర్ణం, పోచమ్మ తండా పరిధిలో గల సర్వేనంబర్ 81లో 112 ఎకరాల ప్రభుత్వ భూములను పరిశీలించారు. వీటిలో ప్రభుత్వం గతంలో కొంతమంది రైతులకు జీవనోపాధి నిమిత్తం భూమి పంపిణీచేసి పట్టాలు ఇచ్చారని రైతులు తెలిపారు.అసైన్డ్ భూములు సాగు చేస్తున్న రైతులు దాదాపు 20 మంది ఈ విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికి వచ్చారు. ప్రభుత్వ భూములను గతప్రభుత్వంలో కొంతమందికి పట్టాలు ఇచ్చారని, కొంతమందికి ఇవ్వలేదని కలెక్టర్‌తో మొరపెట్టుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ భూమిని మేము సాగుచేస్తూ జీవనోపాధి పొందుతున్నామని కలెక్టర్ తో చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేందర్‌జీ, తహశీల్దార్ రాజేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి సానిటరీ నాప్కిన్స్ తయారీ యూనిట్ ప్రారంభం



గీసుగొండ మండలం కొనాయిమాకుల గ్రామ శివారులో సెర్ప్ సౌజన్యంతో నూతనంగా ఏర్పాటుచేసిన స్త్రీ శక్తి సానిటరీ నాప్కిన్స్ తయారీ కేంద్రాన్ని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లాకలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో రాణించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డోలే రాధా చిన్ని, జెడ్పిటిసి పోలీసుధర్మారావు,ఎంపీపీ భీమగాని సౌజన్య, డిఆర్డిఓ సంపత్ రావు,ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

సీసీఐ వరంగల్ జీఎం అమర్‌నాథ్ రెడ్డి బదిలీ

నూతన డీజీఎంగా అర్జున్ దావే బాధ్యతలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ జనరల్ మేనేజర్ అమర్నాథ్‌రెడ్డి బదిలీ అయ్యారు. అదేవిధంగా ప్రస్తుతం ఔరంగాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న అర్జున్‌దావే వరంగల్ బ్రాంచ్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా చార్జ్ తీసుకున్నారు. ఈసందర్భంగా మంగళవారం వరంగల్ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతలపల్లి వీరారావు, కట్కూరి నాగభూషణంల ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం అమర్‌నాథ్‌రెడ్డి, అర్జున్‌దావేలకు పూలేబొకే అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వీరారావు, నాగభూషణంలు మాట్లాడుతూ అమర్నాథ్ రెడ్డి రైతులకు, జిన్నర్స్ కు చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో అర్జున్ దావే కూడా అదేవిధంగా రైతులకు, మిల్లర్స్ కు సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి గోపిశెట్టి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు పింగిలి మల్లారెడ్డి, కమిటీ సభ్యుడు పాలడుగుల రతన్ పాల్గొన్నారు.

ఈఎంఆర్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-సుబేదారి

వరంగల్, జిల్లాలో ఈఎంఆర్‌ఎస్‌ఐ 102 సంస్థలో ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 11 నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శివకుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ రాము తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలని అనుకునే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్స్ సెట్ ను తీసుకురావాలని తెలిపారు. 10వ తరగతి పాసై, 23 నుండి 35 సంవత్సరాలు కలిగిఉండాలన్నారు. ఎల్ఎంవి లైసెన్స్ కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూ హనుమకొండ కలెక్టరేట్లో విికె 108 ఆఫీస్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఇంకా పూర్తి వివరాలకు 9100799258/9494922771,9121108726 /7093197609 నంబరుకు సంప్రదిం చవచ్చని తెలిపారు.

తెలంగాణ ప్రజలకు కేసీఆరే బలం : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-సంగెం

తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆరే బలమని, పేద ప్రజలను అనేక సంక్షేమ పథకాలతో అన్ని విధాలా ఆదుకుంటున్న ఘనత కేసీఆర్ కే దక్కుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మంగళవారం గీసుగొండ మండలం కొనాయిమాకులలో ఏర్పాటుచేసిన సమావేశంలో గొర్రెకుంట, గరీబ్ నగర్, మొగిలిచెర్ల గ్రామాలకు చెందిన 96 కుటుంబాలకు 58 జీఓ లబ్ధిదారులకు కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పట్టాలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకొన్న పేదల ఇండ్లస్థలాల క్రమ బద్ధీకరణచేస్తూ పట్టాలు అందిస్తున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరోనెల రోజులు పొడిగిస్తున్నట్లు సీఎంకేసీఆర్ ప్రకటించడం సంతోషకరమన్నారు. అదేవిధంగా స్వంత స్థలాలు ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, ఎంపీపీ భీమగాని సౌజన్య, సర్పంచ్ డోలే రాదాచిన్ని, కార్పొరేటర్ సుంకరిమనిషాశివ, ప్రజాప్రతి నిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల మానసికోల్లాసానికి క్రీడా పోటీలు : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

కార్మిక సంక్షేమ చైతన్య మసోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు.మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడే సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహి స్తున్న కార్మిక సంక్షేమ చైతన్య మాసోత్సవాల సందర్భంగా నెల రోజులపాటు కార్మికుల సంక్షేమం కోసం ప్రతిరోజు చే పడుతున్న కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా కార్మికుల మానసిక ఉల్లాసంకోసం హన్మకొండ జిల్లా బీఆర్ఎస్, కార్మిక శాఖ,కార్మిక సంఘాల, జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ వారి ఆధ్వర్యములో ఈనెల 10,11వ తేదీల్లో కార్మికులకు 10విభాగాలలో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఈ సందర్భంగా క్రీడా పోటీలలో పాల్గొనే కార్మికులు సంప్రదించవలసిన నిర్వాహకుల వివరాలను ప్రకటించారు. ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీస్ కేశోజు ప్రణయ్ 8309189981, కాజీపేట లేబర్‌అడ్డ సారంగపాణి 9989206203, రాజుడబ్బాల లేబర్‌అడ్డ, శ్రీని వాస్ 9849073501వడ్డేపల్లి లేబర్ అడ్డ, సదా నందం 9182695233, రఘుపతి 94403676 69, జేసీబీ లేబర్‌అడ్డ వెంకన్న 986688322. సుబేదారి లేబర్ అడ్డ సాధిక్ 9959494112, కొండయ్య 9848368976, పబ్లిక్‌గార్డెన్‌అడ్డ శ్యాం 9866416946 లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్మిక మసోత్సవ కోఆర్డినేటర్లు పుల్ల శ్రీనివాస్,కేశోజుప్రణయ్, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వాల పెద్దపీట

మైనార్టీ జాతీయ కమిషన్ సభ్యులు షెహజాది సాహెబా



నవతెలంగాణ-సుబేదారి

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని మైనార్టీ జాతీయ సభ్యులు సయ్యద్ షెహజాది సాహెబా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి 15 సూత్రాల అమలు అనేఅంశంపై సంబంధిత శాఖల అధికారులు, సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం మైనార్టీ జాతీయకమిషన్ నిరంతరం పాటుపడుతోందని అన్నారు. రాజ్యాంగబద్ధంగాఏర్పాటైన జాతీయ మైనార్టీ కమిషన్ మెనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర శాసన సభలు చేసిన చట్టాల అమలుతీరును, సమస్యలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. కమి షన్‌కు సివిల్ కోర్టు అధికారాలున్నాయని, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులను విస్మయించే వారిపై కమిషన్ చట్టపరంగా చర్యలు తీసుకుంటోందన్నారు. పేదప్రజలు, మైనార్టీల కోసం అమలు చేస్తున్న ఐసీడీఎస్, సర్వశిక్ష అభియాన్, మదర్సాల ఆధునీకరణ, ఆర్థిక ఉపాధిరంగాల్లో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చడం తదితర అంశాలపై ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహిసున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చూడాలన్నారు. మైనార్టీ, ఉర్దూ మీడియం పాఠశాలల్లో సరిపడా టాయిలెట్లు ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాల్లోను మైనార్టీ ఉద్యోగులు, మహిళలు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటుచేసి వారి సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తోందన్నారు. మైనార్టీవర్గాల సంక్షేమంకోసం కేంద్రప్రభుత్వం అన్ని పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తుందన్నారు.

మైనార్టీల సమస్యలపై ప్రత్యేక దృష్టి

మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులకు సంబంధించి కమిషన్ దష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని కమిషన్ సభ్యురాలు పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన జాతీయ మైనార్టీ కమిషన్ మెనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర శాసనసభలు చేసిన చట్టాల అమలుతీరును, సమస్యలను పర్యవేక్షిస్తామని చెప్పారు. వత్తి నైపుణ్య శిక్షణ కోసం ఎక్కువ మందిని ఎంపిక చేస్తూ నాణ్యమైనశిక్షణ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఉచిత శిక్షణ కేంద్రాల్లో మైనార్టీ యువతులు ఎక్కువసంఖ్యలో చేరేలా ప్రోత్సహించాలని, వారి కుటుంబీకులకు అవగాహన కల్పించాలన్నారు. మైనారిటీలబ్ధిదారులకు బ్యాంక్ రుణాల వివరాలు క్రమం తప్పకుండ ఇవ్వాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ అబ్దుల్‌బారి, మైనారిటీ సంక్షేమ అధికారి మేన శ్రీనివాస్,డీఆర్‌డీవో ఆకవరం శ్రీనివాస్‌కుమార్, డీఈవో అబ్దుల్‌హై,అడిషనల్ కమిషనర్ అనిసూర్‌రషీద్, మైనారిటీ నాయకులు మసూద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం ధాన్యానికి మద్దతు ధర పెంచాలి : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే ధాన్యానికి మద్దతుధర పెంచాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో ఎప్పుడూచేయని సాహసంచేసి గోదారినీటిని పాఖాలకు తరలించి రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దాని పర్యావసానమే రైతులు పంట విస్తీర్ణం పెరిగి ధాన్యం దిగుబడి పెరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. పాకాల యాకట్టు కింద సుమారు 30 వేల ఎకరాలు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో యాసింగి సాగు చేసుకున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాన్ని మరచిందని వెంటనే మద్దతు ధరపెంచి రైతులకు సహకరించాలన్నారు. పాఖాల ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సరిపోనునీరు అందించడమే లక్ష్యంగాముందుకు సాగుతున్నామన్నారు. రైతులు రాష్ట్ర ప్రణాళికల ప్రకారం వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వ్యవసాయ పంటలను త్వరగా సాగుచేసుకోవాలని తద్వారా అకాల వర్షాల నుండి రైతులు బయటపడే అవకాశాలు ఉన్నాయని వారు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, జెడ్పీటీసీ బత్తిని స్వప్నశ్రీనివాస్, మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామనరసయ్య, వెంకటరెడ్డి, ఎంపీటీసీ బోడ పూలుభారతి, రాగంపేట సర్పంచ్ భాషబోయిన ఐలయ్య, కానాపురం ఉపసర్పంచ్ మేడిద కుమార్, ఏఈఓ సంధ్య, గులాం బాబా, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని హాట్యతండాలో రూ.20లక్షల ఐటీడీఏ నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంగళవారం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ భూమిపూజ చేసి నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతీ తండాలో సీసీరోడ్లు, సైడ్ డ్రైన్లు, మిషన్ భగీరథ ద్వారా ప్రతీఇంటికి తాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునావత్ కమల, జెడ్పీటీసీ బానోతు సింగులాల్,సర్పంచ్ బాదావత్ నీలమ్మవెంకట్రామ్,రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు రంగుకుమార్, ఏఎంసి డైరెక్టర్ రతన్‌రావు, ఏకాంతం, నాయకులు జితేందర్‌రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శ

మండలంలోని దేవిలాల్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. అనంతరం నారాయణపురంకు చెందిన గడ్డం నరహరి, రోల్లకల్‌కు చెందిన కొండ్రాతి యాకయ్య, రావూరుకు బండి ఎల్లగౌడ్ కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మ్యాన్‌హోల్ ఘటనలో ఇద్దరిపై వేటు

శానిటరీ ఇన్‌స్పెక్టర్, జవాన్‌ల సస్పెన్షన్

నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ పరిధి కొత్తూరు జెండా ప్రాంతంలో మ్యాన్‌హోల్‌లోకి దిగి మురుగును తొలగించే క్రమంలో అందులోకి దిగి,శుభ్రం చేసిన ఘటనకు మేయర్, కమిషనర్‌లు తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటన బాధ్యులైన సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, జవాన్ రవిలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్, ఇంఛార్జి కమీషనర్ ప్రావీణ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదు : గుండు సుధారాణి, నగర మేయర్

డ్రైనేజీ లోకి దిగి వ్యర్థాలను చేతులతో తొలగించడం విచారకరం ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదు. జీడబ్ల్యూ ఎంసీ వ్యాప్తంగా అత్యాధునిక పారిశుధ్య విధానాలు అవలం భిస్తున్నాం, కార్మికులచే ఇలాంటి అమానవీయ పనులు చేయించడానికి వీలులేదు. చట్టాలను అధికారులు గౌరవించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని డివిజన్‌లో పర్యవేక్షణను పటిష్టం చేస్తాం.

బీఎన్‌రెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి జీవితం నేటి తరాలకు ఎంతో ఆదర్శనీయం అనుసరణీయం అని ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్‌లు అన్నారు. అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 15వవర్ధంతి సందర్భంగా వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని దోచుకుంటున్న నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ నేతృత్వంలో దళాలను ఏర్పాటు చేసి ప్రజలను ఐక్యపరిచి నైజాంను తరిమికొట్టి వేలాది గ్రామాలను విముక్తి కావించి లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు చెందేలా చేసిన త్యాగధనుడు కామ్రేడ్ బీఎన్‌రెడ్డి అన్నారు. ఆదర్శాలను త్యాగాలను పునికిపుచ్చుకొని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు మందరవి, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నగర నాయకులు జట్టబోయిన నరసయ్య, శ్రీనివాస్, కొమురయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ వైకుంఠ ధామ నిర్మాణం భేష్

నవతెలంగాణ-వరంగల్

మోడల్ వైకుంఠ ధామ నిర్మాణం భేష్‌అని మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా పరిధి 57వ డివిజన్ గాంధీనగర్‌లో బల్దియా ఆధ్వర్యంలో రూ. 4.50 కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పంచభూత మోడల్ వైకుంఠ దామాన్నీ గత శుక్ర వారం ప్రారంభించిన రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ నుండి ప్రశంసలు దక్కాయి.ఈ సందర్భం గా పురపాలక శాఖ మాత్యులు ట్విట్టర్ ద్వారా వైకుంఠ ధామ ఫోటోను షేర్ చేస్తూ ఇందుకు కషి చేసిన నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్‌కలెక్టర్, ఇన్చార్జి బల్దియా కమిషనర్ ప్రావీణ్య, అధికారుల బృందాన్ని అభినందించిన కేటీఆర్ ఈ అద్భుత నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి కేటీఆర్ ట్విట్టర్ ద్వారా వైకుంఠధామ విశేషాలను వివరిస్తూ ఆధునాతన హంగులతో నిర్మించిన ఈ మోడల్ వైకుంఠధామంలో బర్నింగ్ ప్లాట్ ఫామ్ లు, వెయిటింగ్ హాల్స్ లైబ్రరీ, లాకర్ రూమ్స్, పార్కింగ్‌ఏరియా, గ్రీనరీ, లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, సోలార్ ఫెన్సింగ్, మరుగు దొడ్లు వంటి సౌకర్యాలు వినూత్నంగా ఏర్పాటు పట్ల ప్రశంసించారు.

ఇంటర్ ఫలితాల్లో ఏకశిలా జూనియర్ కళాశాల ప్రభంజనం





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఏకశిలా జూనియర్ కాలేజీలు రాష్ట్రస్థాయి ర్యాంకులుసాధించి ప్రభంజనం సృష్టించాయని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. హనుమకొండలోని ఏకశిలా కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఏకశిలా కళాశాల బీపీసీ రెండవ సంవత్సర విద్యార్థిని ఎం.సాయిశృతి 1000 మార్కులకుగాను 992 మార్కులు సాధించగా, అనుష్క 990, శివమణి 990, ఎంపీసీ విభాగంలో 1000మార్కులకు అలేఖ్య 990, ప్రణవ 987, సీఈసీ విభాగంలో 1000మార్కులకుగాను గాయత్రి 979, వైష్ణవి 974, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 470 మార్కులకుగాను వాగ్దేవి 464, వర్షిత 464, నితీష్‌రెడ్డి 464, బైపీసీలో సుమనశ్రీ 440 మార్కులకు 434, సీఈసీ విభా గంలో 500 మార్కులకుగాను హీనా 490, శ్రీవాణి 490 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విజయం దిశగా ప్రోత్సహించిన యాజమాన్యం, ప్రిన్సిపాల్ : బి.అలేఖ్య

ఏకశిల యాజమాన్యం, ప్రిన్సిపల్ అన్నివేళలా అందుబాటులో ఉంటూ మమ్మల్ని విజయం సాధించే దిశగా ప్రోత్సహిస్తున్నారు. ఎంపీసీ సెకండ్ ఇయర్ లో 990 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకు సాధించిన బి. అలేఖ్య.

ఎంబీబీఎస్ సీటు సాధించడమే లక్ష్యం : ఎం.సాయిశృతి

పట్టుదలతో కళాశాలలో మొదటి నుండి నీట్ సంబంధించిన వారం, నెల వారి పరీక్షలు నిర్వహిస్తూ కళాశాల యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తున్నారు. బైపీసీలో 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్‌గా నిలిచిన ఎం.సాయి శృతి.

ఇంటర్ ఫలితాల్లో షైన్ ప్రభంజనం



నవతెలంగాణ -హనుమకొండ

మంగళవారం వెల్లడించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మిడియేట్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ మరియు బైపిసి విభాగాల్లో మొదటి ర్యాంకుసాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా షైన్ కాలేజి విద్యార్థులు సత్తా చాటాలరని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలపై హనుమకొండ నక్కలగుట్టలోని షైన్ కాలేజీ ఆవరణలో డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ , షైన్ రెసిడెన్షియల్ క్యాంపస్ డైరెక్టర్ జె.శ్రీనివాస్, ఐఐటి కో-ఆర్డినేటర్ మూగల రమేష్‌యాదవ్‌లతో కలసి చైర్మన్ మూగల కుమార్‌యాదవ్ విలేకరులతో మాట్లాడారు. మంగళవారం విడుదలచేసిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో షైన్‌జూనియర్ కాలేజీ రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా ఆనందంగా ఉందని ఈ ఫలితాలు రావడానికి కషి చేసిన కాలేజీ అధ్యాపక బృందాన్ని, విశేష ప్రతిభకనబరిచి విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నామని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన అతి సాధారణ విద్యార్థులకు సైతం చక్కటి అకా డమిక్ ప్రోగ్రామింగ్, పకడ్బందీ ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారు చేసి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా కృషి చేశామని తెలిపారు. బైపీసీ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు టీ.హేమప్రియ (23381015 02) 440 మార్కులకు గాను 437 మార్కులు ,ఆర్ వైష్ణవి (2338103762) 437మార్కులు, ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు ఎం. అక్షయ (2338103506) 470 మార్కులకు గా ను 467 మార్కులు,తుత్తూరు వినయ్ (233810 4256) 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే షైన్ విద్యాసంస్థలను విజయకేతనంలో నిలిపారని తెలిపారు . ఎంపీసీ రెండవసంవత్సరం ఫలితాల్లో డి.సుప్రియ 990 మార్కులు వి.శ్వేత 989 మార్కులు టి.రాహిత్య 98 మార్కులు అలాగే బైపిసి రెండవ సంవత్సరంలో డి శ్రీజ 98 మార్కులు ఫస్ప్రియా ఆర్బిన్ 984 మార్కులు డి అమత 983 మార్కులు ఎస్.రితిక్‌కుమార్ 982 మార్కులు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు.

వీరితోపాటు రెండవ సంవత్సరం ఎంపీసీలో 970 మార్కులకుపైన 35 మంది విద్యార్థులు బైపీసీలో 970 మార్కులకుపైన 28 మంది విద్యార్థులు అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 460 మార్కులకు పైన 58మంది విద్యార్థులు బైపీసీలో 430 మార్కులకు పైన 38మంది విద్యార్థులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కళాశాల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజుగౌడ్, కొత్తకొండ శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి






నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

మంగళవారం రోజు ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ రెండో సంవత్సర ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎంపిసి విభాగంలో కైతోజు పూజ 994/1000, నోముల రిషిత 993, కొప్పుల తనుష్ 993, గంపల వినూత్న 993, పసునూర్ అమూల్య 992, కొన్యాల దీపిక 992 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో 991/1000మార్కులు 9మంది విద్యార్థులు సాధించారు. 990 /1000 మార్కులు 13మంది విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో విజయ్ రాయ్ 992/ 1000 ఆడిచెర్లపల్లి వర్ష 991, బొల్లంపల్లి అరవింద్‌కుమార్ 990, అనుమాండ్ల రితిక 99 0, మొహమ్మద్ రాషారెహమాన్ 990, సూర్య వంశీ శిరీష 990 మార్కులు సాధించారు. ఎంఈసి విభాగంలో వడ్లప్రేరణ 986/1000 మాకు కూడా సాధించారు. సిఈసి విభాగంలో సభ 984/1000 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సం తోషాన్ని తెలియజేస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి డైరెక్టర్లు మధుకర్ రెడ్డి సంతోష్ రెడ్డి భవిష్యత్తులో మరింత అత్యుత్తమమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దు తామని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రతీసంవత్సరం రాష్ట్ర జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమమైన ర్యాంకులు సాధిస్తున్న మా విద్యార్థులు ఈ ఏడాది ఐపీఈలో విశిష్టమైన మా ర్కులు సాధించారు. ఈ ఫలితాలు విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.

ఇంటర్ ప్రథమ పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎంపీసీ విభాగంలో ధనావత్ నిహారిక 467/470, ప్రంచాల్ థాకూర్ 467, ఉమేందర్ రెడ్డి 467 ఆకుబత్తిని శ్రీవిద్య 467, నల్ల నేహా467, కుస్తాపురం అక్షయ 467, కుంభం అభినయ 467, గంజి జగదీశ్వర్ 467, దేవరపల్లి అనిత 467, వేమిరెడ్డి శ్రీజ 467 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో 466/470 మార్కులు 45 మందికి పైగా విద్యార్థులు సాధించారు. 465/470 మార్కులు 28 మందికి పైగా విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో వద్దే అర్చన 436/440, దాసరి జ్ఞానీషా 436, ఆకోజి వార్ అక్షయ 436, ఎస్ శశి 436

పి.అభిలాష 436 మార్కులు సాధించారు. ఎంఈసి విభాగంలో జి.రాగిణి 492/500 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలోరాజ్ పురోహిత్ డింపుల్ 490/ 500, సంధ్య కాటన్ 490 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఈవిజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి భవిష్యత్తులో మరింత అత్యుత్తమమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న మా విద్యార్థులు ఈ సంవత్సరం ఐపీఈలో కూడా విశిష్టమైన మార్కులు సాధించారు ఈ ఫలితాలు విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.

శానిటరీ ఇన్స్పెక్టర్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న దండే శ్రీహరి కాంట్రాక్టు ఉద్యోగం రెగ్యులరైజ్ అయిన సందర్భంగా వారిని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, సీపీఎం ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య, చిట్యాల జనార్ధన్, అజయ్ సారధి, వార్డు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

మానుకోట మున్సిపాలిటీకి స్వీపింగ్ మిషన్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద పట్టణ పరిశుభ్రత కొరకు 50 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన నూతన రోడ్ స్వీపింగ్ మిషన్ వాహనాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, సుర్ణపు సోమయ్య, అజయ్ సారధి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

తొర్రూరులో రూ.152 కోట్లతో అభివృద్ధి పనులు

పట్టణ మహిళలు, యువత ప్రగతిపై ప్రత్యేక దృష్టి

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరునుమున్సిపాలిటీ చేసుకున్నాం. ఇప్పటికే 152 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నాం. తాజాగా సిఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌లు ఇచ్చిన 50 కోట్ల రూపాయలతో పాటు అమృత్ పథకం కింద వచ్చిన 25 కోట్ల రూపాయల నిధులు కలిపి మొత్తం 75 కోట్ల రూపాయలతో మరింత అభివృద్ధికి, నిరంతర మంచినీటి సరఫరాకు కృషి చేస్తున్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ చేసిన పనులు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, కాంగ్రెస్ పాలనలో తొర్రూరు పట్టణం ఎలా ఉండేది..? ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలా ఉంది..? బేరీజు వేసుకోవాలని మంత్రి ఎర్రబెల్లి పేర్కొన్నారు. తొర్రూరు పెద్ద చెరువు అభివృద్ధి, నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం, ఇండోర్ స్టేడియం, ప్రజలందరికీ ఉపయోగపడేలా భారీ కమ్యూనిటీ హాలు, టీచర్స్ కాలనీ నుండి పాల కేంద్రం వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ విస్తరణ, హై మాస్‌లైట్లు, డ్రైనేజీల నిర్మాణం, వరద నీటి మళ్ళింపునకు కాలువల నిర్మాణం, బుడగ జంగాలు, ఎస్సీలు, వివిధ కులాల కోసం కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం,డంపింగ్ యార్డు,



స్మశాన వాటిక అభివృద్ధి, సిసి రోడ్లు ఇలా తొర్రూరు పట్టణానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, అన్ని హంగులు సమకూరుస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచాను. సిఎం కేసీఆర్ ఆశీస్సులతో మంత్రి నయ్యాను. మీ రుణం తీర్చుకుంటూ మీరు మెచ్చే మీకు నచ్చే విధంగా పని చేస్తానని మంత్రి ఎర్రబెల్లి భరోసా ఇచ్చారు.

పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరగాలి...

తొర్రూరులోనే అత్యధికంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశామని, 726 గృహాలు మంజూరు చేయగా, 412 గృహాలు పూర్తి అయ్యాయని, రెండు రోజుల్లో వార్డుల వారీగా పారదర్శకంగా పార్టీలతో ప్రమేయం లేకుండా డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక జరగాలని ఆదేశించారు. ఎక్కడా బద్ నామ్ కావద్దని చెడ్డ పేరు తెచ్చుకోవద్దని పార్టీ నేతలకు మంత్రి సూచించారు. ఖాళీ స్థలాలు ఉన్న వారికి రెండు దశలుగా గృహ నిర్మాణానికి 3లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయిస్తామని తెలిపారు. దళిత బంధు సంబంధించి గతంలోనే 500 మందికి నిధులు ఇచ్చామని, మరో



500 మంది ఎంపిక వెంటనే చేపట్టాలని చెప్పారు.

ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా కుట్టు శిక్షణ....


పాలకుర్తి నియోజకవర్గంలో 10వేల మంది మహిళల ఉపాధి కోసం కుట్టు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ ప్రారంభించామని, మూడు విడతల్లో 3 వేల మందికి ప్రభుత్వ నిధులతో శిక్షణ ఇప్పించి, 10వ తరగతి పూర్తి చేసిన వారికి వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌లో ఉద్యోగావకాశాలు కల్పించబోతున్నామని తెలిపారు. మిగలిన 7 వేల మంది మహిళలకు ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా రూ.10 కోట్ల వెచ్చించి, కుట్టు శిక్షణ ఇప్పించబోతున్నామని, తొర్రూరు మున్సిపాలిటీలో ప్రతి వార్డులో 50 మంది మహిళలను శిక్షణ కోసం ఎంపిక చేయాలని, విధిగా 25 మంది ఉండాలని కౌన్సిలర్లను, వార్డు ఇన్ చార్జీలను మంత్రి ఆదేశించారు. కంపెనీ వారే రవాణా సదుపాయాన్ని, భోజన వసతిని కల్పిస్తూ, యువకులకు 12వేల రూపాయల చొప్పున వేతనం అందచేసి శిక్షణ ఇస్తారని ప్రతిభ ఆధారంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని మంత్రి వివరించారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ఆత్మీయ అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎర్రబెల్లి ట్రస్టు చేస్తున్న సేవలను వివరించారు. మంత్రి ఎర్రబెల్లి నిరంతరం తన నియోజకవర్గ ప్రజల కోసం పరితపిస్తారని, అభివృద్ధే ఊపిరిగా పని చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మహిళలతో కలిసి, వారికి వడ్డిస్తూ, సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతుబంధు సమితి బాధ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

తొర్రూరు హాస్పిటల్ అప్ గ్రేడ్ చేస్తాం...

తొర్రూరు ప్రభుత్వ హాస్పిటల్‌ను త్వరలోనే 100 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని, జీవో కూడా రానున్నదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. తొర్రూరు ప్రభుత్వ దవాఖానాలో రూ.12 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మర్చురీని మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొర్రూరు పట్టణ అభివృద్ధి, అవసరాలకు తగ్గట్లుగా హాస్పిటల్‌ను 30 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. జీవో కూడా త్వరలోనే వెలువడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్, ఆర్డీఓ రమేష్, ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, ఆయుర్వేద సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిరంజని, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీరజ్, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్




నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత, భీమా సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారోబార్లు, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రత్యేక హోదాకల్పించి కనీస వేతనం 21,500, సఫాయి, పంపు అసిస్టెంట్లు, ఎలక్ట్రీషన్, ట్రాక్టర్ డ్రైవర్ల కనీస వేతనం 15,500 రూపాయలు ఇవ్వాలని కోరారు. గ్రామ పంచాయతీ నిధుల నుండి కాకుండా నేరుగా వేతనాలను ప్రభుత్వమే సిబ్బంది అకౌంట్‌లలో జమచేయాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రమాదవశాత్తు మరణించినట్లయితే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకన్న ఉపాధ్యక్షులు బాబు, కార్యదర్శి అర్జున్, సభ్యులు ఉపేంద్రచారి, గోపి, మంగ్య, వాసు, గణేష్, యాకన్న, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు.

గుండె వైద్యులను నియమించాలి

గుండెనొప్పి వస్తే ఖమ్మం వరంగల్ జిల్లాలకు ఉరుకాల్సిన దుస్థితి..?


జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా ఆసుపత్రుల్లో గుండె వైద్యులను నియమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శిశంతన్ రామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇదే విషయమై సీఎం కేసీఆర్‌కు శంతన్ రామరాజు స్పీడ్ పోస్ట్ ద్వారా లేఖ రాశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హఠాత్తుగా వచ్చే గుండె జబ్బులతో యువత పిట్టల్లా రాలి పోతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. గుండె నొప్పికి గురైన వ్యక్తులకు కార్డియాలజిస్టులు అందుబాటులో లేకపోవడంతో మృత్యువాత పడటం శోచనీయమన్నారు.ఉన్నోడైనా లేనోడైనా గుండె నొప్పి వస్తే ఖమ్మం, వరంగల్ జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈప్రయాణ మధ్యకాలంలో బ్రతికితే హాస్పిటల్‌కి... లేదంటే స్మశానానికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ జిల్లా ఆసుపత్రుల్లో గుండె డాక్టర్లను నియమించడంతోబాటు ఆంజియోగ్రామ్ లాంటి రోగ నిర్ధారణ యంత్రాలను ఏర్పాటుచేయాలన్నారు.గుండెవైద్యం ఖరీదుగా మారడంతో ప్రయివేటు వైద్యం కూడా బడుగుబలహీన వర్గాల ప్రజలకు భారంగా మారిందన్నారు. ఇటీవల ప్రారంభించిన మెడికల్ కాలేజీల్లో వైద్యసేవలు సాధ్యమైనంత త్వరగా ఆధునిక వైద్యసేవలు అందించాలన్నారు.


సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడిగా శివరాజు



నవతెలంగాణ-నర్మెట్ట

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా రామిని శివరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల సర్పంచులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నర్మెట్ట మండల కేంద్రంలో జరిగిన సర్పంచుల సమావేశంలో అధ్యక్షుడిగా శివరాజు, ఉపాధ్యక్షులుగా లకావత్ కిరణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైన అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచుల జ్వాలా శ్వేతా, శంకర్ నాయక్, నీరేటి రాణి, బి.శ్రీను, హేమలత, మరియ, నీల, పావని పాల్గొన్నారు.


ప్రభుత్వ కళాశాల టాపర్‌గా హిమబిందు : ప్రిన్సిపాల్



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన ఎం.హిమబిందు ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 965 మార్కులు సాధించి కళాశాల టాపరిగా నిలిచిందని ప్రిన్సిపాల్ జయశ్రీ మంగళవారం తెలిపారు. అలాగే 961 మార్కులతో సిహెచ్ సౌజన్య, బైపిసి ద్వితీయ సంవత్సరంలో జి.ఉషశ్రీ 962, సిహెచ్.మేఘన 956, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 452 మార్కులతో ఎస్.భారతి, 431 మార్కులతో లిఖిత, 431 మార్కులతో రేష్మి, బైపిసి ప్రథమ సంవత్సరంలో 410 మార్కులతో జె.సరస్వతి, బి.కావ్య 397 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానాలు పొందారని ఆమె తెలిపారు. కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 76 మంది విద్యార్థులు ఉండగా 59 మంది పాస్ అయ్యారని, 17 మంది ఫెయిల్ అయ్యారని, అలాగే ద్వితీయ సంవత్సరంలో 74 మంది విద్యార్థులకుగాను 66 మంది పాస్ అయ్యారని ఎనిమిది మంది ఫెయిల్ అయ్యారని ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు.

వెల్దండ గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరం




నవతెలంగాణ-నర్మెట్ట

దేశానికి ఆదర్శంగా కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. మంగళవారం నర్మెట్ట మండలంలోని వెల్దండ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ వెంకట రమణారెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు, ప్రిస్క్రిప్షన్ ఆర్డర్ అద్దాలు, పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అగిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి గౌస్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిశోర్, క్యాంప్ టీం లీడర్ డాక్టర్ ఝాన్సీ, ఆరోగ్యపర్యవేక్షణాధికారి భాగ్యమ్మ, ఆప్టోమెట్రిస్ట్ కరుణాకర్, డేటా ఆపరేటర్ ముజమ్మిల్, ఎఎన్‌యం అమత, సరిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వస్త్ర సంచులను ప్రోత్సహించాలి


మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

ప్లాస్టిక్ పై సమరం సాగించాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని తొర్రూరు మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు.మంగళవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలను గుర్తించి 3వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ 120 మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు, గ్లాసులు, ప్లేట్లు, ఇయర్ బర్డ్స్ వాడినా, నిలువచేసిన, దిగుమతి చేసుకున్నా, పంపిణీ చేసిన రూపాయలు వెయ్యి నుండి 25 వేల రూపాయల వరకు జరిమానాలు విధించి వారి షాపు లైసెన్సులు రద్దు చేయబడతాయన్నారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. చేసుకొని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందన్నారు. దుకాణ యజమానులు తడి, పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ఈ నియమాలను ఉల్లంఘించిన వారికి రూపాయలు వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిల్‌కలెక్టర్ వెంకట్రాం నరసయ్య, శేఖర్ పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీ బిడ్డ.. చదువులో దిట్ట...



నవతెలంగాణ-పెద్దవంగర

రైతు కుటుంబంలో పుట్టి చదివింది ప్రభుత్వ కళాశాలే అయినా కార్పొరేట్ దీటుగా మార్కులు సాధించింది. మహబూబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల మల్లేశం-రాణిల కుమార్తె రమ్యశ్రీ. మల్లేశం పీజీ పూర్తి చేసి ఉద్యోగం రాకపోవడంతో వ్యవసాయం చేస్తూ, జీవనం సాగిస్తున్నాడు. రాణి గృహిణి. వీరికి ముగ్గురు సంతానం. రమ్యశ్రీ, శివానంద్, నందకిషోర్. రమ్యశ్రీ మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించింది. పదిలో 9.8 మార్కులు సాధించింది. ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరంలో 433 మార్కులు సాధించి, అందరి మన్ననలు అందుకుంది. తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ కావడమే లక్ష్యం. అధ్యాపకులు,తల్లిదండ్రుల సలహాలు సూచనలతో మంచి మార్కులు సాధించాను. భవిష్యత్తులో డాక్టర్ కావాలన్నదే లక్ష్యం. ఇప్పటి నుండే ఎంసెట్, నీట్ ఎంట్రెన్స్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నాను.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఎమ్మెల్యే పర్యటించిన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం ధరలు ఎలా ఉంది.సకాలంలో కాంటాలు అవుతున్నాయా..? డబ్బులు ఇస్తున్నారా..? అని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులను సంప్రదించాలని వారి మూలంగా కూడా ఇబ్బందులు ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి.ఫరీద్, మార్కెట్ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, యాళ్ల మురళీధర్ రెడ్డి ఉన్నారు.




తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోనిగంటి రాజన్న ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లోధాన్యం రాశులను పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునగంటి రాజన్న, సుధాకర్‌లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అకాల వర్షంతో వివిధ పంటలు మొక్కజొన్న, వరి ధాన్యాలు తడవడంతో రైతులు తల పట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ క్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్పందించి వ్యవసాయ మార్కెట్‌కి వచ్చి రైతులను ఆదుకుంటామని అన్నారు. రైతు సంఘం నాయకులు ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు పలు డిమాండ్ చేయగా మార్క్‌ఫెడ్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని, రైతులకు 5 రూపాయలు భోజనం ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.


టూరిజం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

టూరిజం ప్రాజెక్టు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినిసమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టూరిజం అభివృద్ధి పనులు, పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాల్లో దేవాలయ అభివృద్ధి పనులు, కళ్యాణ మండపం, అంతర్గత రోడ్లు, గెస్ట్ హౌస్, హెూటల్, ఆలయ పరిసరాల్లో ప్రజల సౌకర్యార్ధం ప్రతిపాదించిన పనులను వెంటనే చేయాలని టూరిజం, రోడ్లు భవనాలు, దేవాదాయ శాఖ సంబంధిత కాంట్రాక్టరలను ఆయన ఆదేశించారు. పనులు పూర్తైన వెంటనే ఆలయ ప్రాంగణంలో ప్లాంటేషన్ పనులు నిర్వహించాలన్నారు. త్వరలో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించనున్న నేపథ్యంలో పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఈ నాగేంద్రరావు, ప్రొఫెసర్ పాండురంగారావు, ఈఈ హుస్సేన్, గోపాలరావు, నర్సింహారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-గార్ల

విద్య హక్కు చట్టం నిబంధనలను తుంగలో తొక్కుతూ అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ తగిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి ఎం.మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో ఎన్‌డి పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పిడిఎస్‌యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ చైతన్య, నారాయణ, ఎస్ఆర్ తదితర ప్రయివేటు కళాశాలలు ముందస్తు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్‌లు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను మోసం చేస్తుందని మండిపడ్డారు. రానున్న విద్య సంవత్సరంలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రయివేటు విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు యం.మహేష్, బిచ్చు,పవన్, కుమార్ తదితరులు ఉన్నారు.

వేధింపులకు పాల్పడిన వారిని శిక్షించాలి : ఐద్వా



నవతెలంగాణ-గార్ల/డోర్నకల్

రెజ్‌లర్ల(క్రీడా కారులపై)లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ శశి భూషణ్ శరణ్ సింగ్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రేజర్లకు న్యాయం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా డిమాండ్ చేశారు.లైంగిక వేధింపులకు గురైన బాధితులు రేజ్‌లర్లకు న్యాయం చేయాలని స్దానిక మసీదు సెంటర్‌లో ఐద్వా అధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కవితా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అసమర్దత పాలన కారణంగా మహిళల హక్కుల రక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయకపోవడం వలన మహిళలపై వేధింపులు రోజుకు రోజు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ హక్కుల రక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేసి అన్ని రంగాలలో వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అందోళనలో నాయకులు ప్రమీల, చంద్రమ్మ, సుజాత, ఉప్పలమ్మ మల్లీ శ్వరి, సంధ్య, చెక్కిలి, ప్రమీలా, బంగారి తదితరులు ఉన్నారు.

జేపీఎస్‌లను బెదిరించటం సరికాదు : కొత్తపల్లి రవి







నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న వేలాదిమంది పంచాయతీ కార్యదర్శులను మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరించడం రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు, ప్రభుత్వానికి సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎందుకు పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించడం లేదని ప్రశ్నించారు. సాధారణంగా రెండు సంవత్సరాలకు ప్రొబిషన్ పీరియడ్ పూర్తయి పూర్తిస్థాయి ఉద్యోగిగా గుర్తించాలని నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంగించడం సరికాదన్నారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉద్యోగం చేస్తున్న వారి పట్ల సానుకూలదకృథంతో కాకుండా బెదిరింపులకు పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న హక్కులను సైతం నేటి పాలకులు కాలరాస్తూ ఏస్మాలాంటి దుర్మార్గపు చట్టాలను ప్రయోగిస్తామనటం తెలంగాణ ప్రజల, ఉద్యోగుల, అమరవీరుల ఆశయాలకు విరుద్ధమన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని రవి కోరారు. అనంతరం డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, విఏఓలు, గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న ఆందోళనలకు సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ సంపూర్ణ మద్దతును ఇస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాపంథా జిల్లా నాయకులు రాజేశ్వర్ రెడ్డి, సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్, మండల సహాయ కార్యదర్శి సేగ్గం యాకయ్య, నాయకులు కొమ్మనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నోటీసు తీసుకునేది లేదు... సమ్మె విరమించేది లేదు...

పాలకుర్తి : ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగా మంగళవారం జిల్లా డిఆర్డిఓ గూడూరు రామ్‌రెడ్డి, పాలకుర్తి ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్‌లు సమ్మెను విరమించి విధుల్లో చేరాలని, లేని పక్షంలో తొలగిస్తామని నోటీసులు ఇచ్చేందుకు వెళ్లడంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నోటీసులు తీసుకోకుండా నిరాకరించారు. ఉద్యోగ భద్రత కల్పించేంతవరకు నోటీసులు తీసుకునేది లేదు, సమ్మెను విరమించేది లేదని, జీవో వస్తేనే జీపీలోకి వెళతామని జెపిఎస్‌లు స్పష్టం చేశారు. సమ్మెలో ఉన్న జెపిఎస్‌లు నోటీసులు తీసుకోకపోవడంతో అధికారులు వెనుతిరిగారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీవో వచ్చేంతవరకు సమ్మె విరమించేదే లేదని స్పష్టం చేశారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీవో విడుదల చేయాల్సిన ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో వెట్టి చాకిరి చేయించుకొని సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు అందించడం విడ్డూరంగా ఉందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఈజీఎస్ సిబ్బంది సంఘీభావం తెలిపారు. సమ్మె లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్ష, కార్యదర్శులు యుగేందర్, మహేష్, ఉపాధ్యక్షురాలు రమ్య, నాయకులు చంద్రశేఖర్, శ్రీకాంత్, సతీష్, వెంకటేష్, సాగర్, శిరీష, సునీత పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి


సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జనగామ : ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కనుక రెడ్డి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శిలను పర్మినెంట్ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శిలు చేస్తున్న చేస్తున్న నిరువదిక సమ్మెకు సీపీఎం మద్దతు తెలిపిందన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉద్యోగ కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా వారిని పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమన్నారు. వారి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్, రామావత్ మిత్య నాయక్, నాయకులు పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, నాయకులు బొట్టు శివ, పుతుకునూరి కనుకచారి, మారేడు వినోద్, వల్లబోజు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె







నవతెలంగాణ-బయ్యారం

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఏల మంగళవారం 23వ రోజు నిరవధిక సమ్మెకు గ్రామ మహిళ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. మండలంలోని వివోఏల ఓబిలు న్యాయమైన శ్రమకు తగ్గ వేతనం డిమాండ్ కోసం చేస్తున్న నిరవధిక సమ్మె మద్దతుగా సంఘీభావం, స్థానిక ఏపీఎంకు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి కుంట ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ వివోఎల ఓబీలు చేస్తున్న సమ్మెకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వల్లాల వెంకన్న, వసంత, సునీత, కృష్ణకుమారి, లక్ష్మీ లలిత, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గార్ల : వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి నెలకు 26 వేల రూపాయల వేతనాలు చెల్లించేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో చేపడుతున్న రాష్ట్రవ్యాప్త నిరవాధిక సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక ఐకెపి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి సంబంధిత సిబ్బందికి సమ్మె నోటీసును అందించారు.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు.ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని పాలకవర్గ సభ్యులు సెర్ప్ అధికారులకు సమ్మె నోటీస్‌ను అందించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో సమ్మె శిబిరం వద్ద నుండి పట్టణ పుర విధుల్లో మహిళలు స్థానిక సమైక్య కార్యాలయం వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ రాణి, జిల్లా నాయకురాలు సిహెచ్. మౌనిక, ఓబి సభ్యులు భాగ్యమ్మ, స్వాతి, సైదమ్మ, మౌనిక, సల్మా రాజ్యలక్ష్మి, విజయ, ఉష, వెంకటలక్ష్మీ, రజిత, వివోఏల సంఘం మండల నాయకులు బి.ఉమా, వినోద, వివోఏలు తదితరులు ఉన్నారు.

పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు చేస్తాం...

నెల్లికుదురు : వివోఎల సమస్యలను సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మహిళా సంఘాల సభ్యులతో కలిసి ఉద్యమాలు చేస్తామనిసిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలోని వివోఎల సమ్మెకు అయా గ్రామాల డ్వాక్రా గ్రూపు అధ్యక్ష కార్యదర్శులతో కలిసి సంఘీభావం తెలిపి అనంతరం అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల వివోల అధ్యక్ష కార్యదర్శులుతో సిఐటియు మండ కార్యదర్శి ఈసంపల్లి సైదులు మాట్లాడుతూ గ్రామాలలో వివోఎల ద్వారానే ఇప్పటివరకు డ్వాక్రా గ్రూపులు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని గ్రామాలలో విజయవంతం చేసేందుకు వివోఏల పాత్ర కీలకమన్నారు. వివోఏలు నిరవధిక సమ్మె 22 రోజులు దాటిన పుటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వాలకు మహిళలతో అవసరం లేదా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఈ నిరవధిక సమ్మె చేస్తున్న వారికి వివోలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన సమస్యలు వివోఏలను ఉద్యోగులుగా ప్రకటించాలని, వారి తొమ్మిది రకాల డిమాండ్స్‌ను పరిష్కరించాలన్నారు. లేనియెడల గ్రామాలలో ఉన్న మహిళలందరిని ఏకం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాధిక, ఇందిరా, బిరు యాకయ్య పెరుమాళ్ళ మంజుల, రాము, శ్రీను, మంజుల, నసిహత్ బేగం, కవిత, విజయలక్ష్మి ఆదిలక్ష్మి శ్వేత డ్వాక్రా,వివోల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

తల్లి కలలను సహకారం చేసిన విద్యార్థి



నవతెలంగాణ-రాయపర్తి

తల్లికలను సహకారం చేయడానికి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఘన విజయం సాధించాడు మండలంలోని ఓ విద్యార్థి వివరాల్లోకి వెళితే మండలంలోని మైలారంకు చెందిన జనగం కళ్యాణి-కిశే కుమారస్వామి దంపతుల కుమారుడు శశాంక్. శశాంక్ హనుమకొండ ఎస్ ర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేశాడు. మంగళవారం ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదల కాగా శశాంక్ 1000 మార్కులకుగాను 990 మార్కులు సాధించి రాష్ట్రంలో తృతీయస్థానం సాధించాడు. గ్రామస్తులు, మండల ప్రజలు శశాంక్ సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.





వైద్య పరీక్షల రిపోర్టులు అందజేత

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో గత నెలలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి, సిఎస్‌సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన వారికి ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈవైద్య శిబిరంలో 54రకాల పరీక్షలునిర్వహించగా, వచ్చిన రిపోర్టులను గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్థానిక సర్పంచ్ కందగట్ల రవి రోగులకు అందజేశారు. సిఎస్‌సి హెల్త్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష రిపోర్టులను పరిశీలిం చి తీసుకోవలసిన జాగ్రత్తలను రోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ కేర్ డిస్టిక్ కో ఆర్డినేటర్ జాహిద్, సిసిఅఫ్రోజ్‌ఖాన్, ల్యాబ్ టెక్నీషియన్స్ బుచ్చిబాబు, అనీష్,పంచాయతీ కార్య దర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

కరాటే ఆత్మరక్షణకు దోహదం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



పిల్లలకు కరాటే, కుంగ్ఫూ నేర్పించడంతో భవిష్యత్తులో విద్యార్థులు తమకు తాము ఆత్మ రక్షణ చేసుకోవడంతో పాటు సమాజంలోని సంఘవిద్రోహులను నివారించడానికి దోహదపడుతుందని అలంకానిపేట సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మిరవి అన్నారు. మండలంలోని అలంకానిపేట గ్రామంలో వేసవి సెలవులలో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పిల్లలకు కరాటే ఫ్రీ కోచింగ్ సెంటర్ను గ్రామ సర్పంచ్ మంగళవారం ప్రారంభించారు. అలంకానిపేట స్పార్క్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ గడ్డల రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు సర్పంచ్ చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలకు విద్యతోపాటు కరాటే వారి ఆత్మరక్షణ కొరకు ఎంతగానో దోహదం పడుతుందని, ఇంకా ఆడపిల్లలకైతే అల్లరి మూకల ఆకతాయిలాల నుండి వారిని వారు రక్షించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడడమే కాకుండా వారి ఆత్మస్థైర్యాన్ని కూడా పెంపొందిస్తుందన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని కరాటేకు కేటాయించుకునిసద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్ర మంలో ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, అకాడమీ మాస్టర్ గడ్డల రాజు, మాజీ కరాటే అకాడమీ మాస్టర్ మాదాసు సదానందం, అంగన్వాడీ టీచర్లు పద్మ, మంజూల, అలంఖానిపేట, తోపనపల్లి స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

15న గ్రామీణ క్రీడలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు భీమదేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి కప్ 2023 క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్ తెలిపారు అథ్లెటిక్ ఫుట్బాల్ కబడ్డీ కోకో వాలీ బాల్ ఆటలను ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు 15 సంవత్సరముల నుండి 36 సంవత్సరాల లోపు వారు ఈనెల 12వ తేదీ లోపు మండల పరిషత్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట జూబ్లీ మార్కెట్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాల యం నందు హనుమాన్ జయంతి ఉత్సవాల కరపత్రలు ఆలయ అర్చకులు జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి ఆలయం నందు హనుమాన్ జయంతి ఉత్సవాలను ఈనెల12 నుండి14 వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు హనుమాన్ శోభాయాత్ర మహిళా కోలాటాలతో, విచిత్ర వేషధారణతో నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం గణపతి ,నవగ్రహ, పంచసూక్త, రుద్ర హోమాలు, జరుగుతాయని, ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి నవరసాలతోటి అభిషేకం, పూర్ణాహుతి, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో అనగం యాదగిరి, మిట్టపల్లి రవీందర్, గన్ను రమేష్, లక్ష్మీనారాయణ, మహేష్, సత్యనారాయణ, సురేష్, కష్ణమూర్తి, రఘు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా రౌతు శ్రీనివాస్ నియామకం

నవతెలంగాణ-సంగెం

పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుంటపల్లికి చెందిన రౌతు శ్రీనివాస్ ను నియామకం చేశారు.నూతన ప్రధాన కార్యదర్శి రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పదవి అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు సింగారం ప్రేమ్‌కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. నాకు అప్పచెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ సంస్థ ఎదుగుదలకు నిరంతరం కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లటి రాజ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి పిడుదపెల్లి గాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, మహేందర్, ఇతర సభ్యులకు పాల్గొన్నారు.

రాశి పత్తి రైతు సమృద్ధి సదస్సు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కోతులనడుమ గ్రామం లో రాశి కంపెనీ వారు, రాశి పత్తి రైతు సమృద్ధి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాశి కంపెనీ ఆర్సీఎం సూర్యప్రకాష్మా రెడ్డి మాట్లాడుతు, అధిక వర్షాలను, మరియు, రసంపీల్చు పురుగులను తట్టుకొనే విత్తనాలను, గత 50 సంవత్సరాలుగా రైతులకు రాశి అందిస్తుందన్నారు.

రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



భారతదేశంలోని పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేసి, గ్రంథంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల అమరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ పిలుపుమేరకు మంగళవారం పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ చలమల్ల రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగమని, అలాంటి గ్రంథం పై నూటికి 90శాతం మంది ప్రజలకు అవగాహన లేక పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమవుతూ ప్రజా జీవితం అన్ని రంగాల్లో అభివద్ధి లేక అధోగతి పాలవుతుందన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఒకవేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన సమయంలో స్పందించకపోతే, ధర్మసమాజ్ పార్టీ రాష్ట్రవ్యా ప్తంగా పోరాటాన్ని ఉదతం చేస్తుందనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి అశోక్, ప్రగతిసింగారం గ్రామ అధ్యక్షుడు రమేష్, సతీష్, రాజు, మహేందర్, నాగరాజు, రవి, మహిళా నాయకులు రూపా, మానస, సుమలత, మమతా తదతరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ షోద అనితరామకృష్ణ

నవతెలంగాణ-పరకాల

మున్సిపల్ పరకాల ఆధ్వర్యంలో పట్టణంలో చేపడుతున్న అభివద్ధి పనుల్లో వేగం పెంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషు అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత -రామకష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు అభివృద్ధి పనులు, కార్య నిర్వహణ పనుల 25 అంశాలపై స్థానిక కమిషనర్ శేషు బిల్లును ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న పలు అభివద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరలో పనులను పూర్తి చేయాలని ,వేసవికాలం దష్ట్యా నీటి సరఫరా సక్రమంగా జరిగేటట్లు సంబంధిత అధికారులు ప్రత్యేక చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి జైపాల్‌రెడ్డి ,స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎట్టకేలకు గద్దెకూల్చి ప్లాటు అప్పగించిన కార్పొరేటర్



'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ పరిధిలోని ఎంహెచ్ నగర్ లో గత మూడు రోజులుగా తన ప్లాట్ కోసం పోరాటం చేస్తున్న మహబూబీ కథ ఎట్టకేలకు సుఖాంతం అయింది. శనివారం 'నవ తెలంగాణ'లో ప్రచురితమైన 'పేద గుడిసెపై పెద్దలకన్ను' కథనానికి స్పందన లభించింది. మంగళవారం స్థానిక కార్పొరేటర్ సురేష్‌జోషి బీఆర్ఎస్ జెండా గద్దెను కూల్చి, మహబూబికి ప్లాటును అప్పగిం చారు. మహబూబీ గత 17 ఏళ్లుగా ఎంహెచ్‌నగర్‌లో గుడిసె వేసుకొ ని నివసిస్తున్నారు. కానీ ఇటీవల తల్లి అనారోగ్య కారణాల రిత్యా తల్లి గారి ఊరైన వర్ధన్నపేటకు వెళ్ళగా ఇదే విధంగా భావించిన స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత శుక్రవారం రాత్రికి రాత్రి పార్టీ జెండా గద్దె నిర్మించారు. విషయం తెలుసుకున్న మహబూబీ శని, ఆదివారాలలో తన ప్లాటు తనకే దక్కాలని పోరాటం చేశారు. మహబూబ్ పోరాటానికి వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు కుసుమ సతీష్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, తదితర నాయకులు సంఘీభావం ప్రకటించి, విషయాన్ని మీడియా, పోలీస్, మున్సిపల్ అధికారుల దష్టికి తీసుకెళ్లారు. దీంతో బీఆర్ఎస్ దిద్దుబాటు చర్యలు తీసుకుంది. అందులో భాగంగానే మంగళవారం స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెని కూల్చి, ప్లాట్‌ను తిరిగి మహబూబికి అప్పగించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ సురేష్ జోషి మాట్లాడుతూ స్థానిక నాయకులు మహబూబి గుడిసె కూల్చి జెండా గద్దె నిర్మించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. విషయం తనకు తెలియదన్నారు. ఎమ్ హెచ్ నగర్ లో సుమారు 700 గుడిసెలు ఉన్నాయని, వాటిలో 20 నుండి 30 వరకు గుడిసెలు ఖాళీగాఉంటున్నాయని, కాలిగుడిసెలవల్లే సమస్యలు వస్తున్నందున అందరూ నివాసం ఉండాలని అన్నారు. గుడిసె వాసులకు కావలసిన మౌళిక వసతులు కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-నడికూడ

రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరణ చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ మూడేళ్లకే పూర్తి అయినం దున ఆటోమేటిక్ గా రెగ్యులర్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనిపేర్కొన్నారు. పోటీపరీక్షల ద్వారా సాధించిన ఉద్యోగాన్ని సమ్మెలో పాల్గొంటే తొలగిస్తామనడం నియంతృత్వ ప్రభుత్వా నికే చెల్లిందన్నారు. పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యదర్శులు సంఘం పెట్టొద్దు, సమ్మెచేయొద్దు అంటూ బెదిరింపులకు దిగడం ప్యూడలిజంలో ఉన్నామా అనే భావన కలుగుతుందన్నారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వం అప్రజాస్వామిక పద్ధతుల్లో వ్యవహరిం చడాన్ని టీపీటీఎఫ్ ఖండిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బేషరతుగా పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విరమింపజేసి సర్వీసును క్రమబద్ధీకరణ చేసి ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రదర్శించాలని రావుల రమేష్ డిమాండ్ చేశారు.

చెన్నారావుపేట : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జూనియర్,ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలనీ మండల కాంగ్రెస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం గడువు పూర్తయిన తరువాత కూడా రెగ్యులర్ చేయక పోవడం సిగ్గుచేటన్నారు. కార్యదర్శులు న్యాయమైన పోరాటం చేస్తుంటే వారిని సమ్మె విరమించక పోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రభుత్వం నోటీస్ లు ఇచ్చి భయపెట్టడం చాలా దారుణమన్నారు.

ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన ఆటో డ్రైవర్ కూతురు

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని ముస్త్యాలపల్లికి చెందిన బొట్ల రాజేందర్-సునీతల కుమార్తె బొట్ల బ్రమిని హన్మకొం డలో ఆర్‌డి జూనియర్ కళాశాల (డి.ఆర్.డి.ఎ స్కీం) లో ఇంటర్ విద్యనభ్యసించి మంగళవారం రోజు వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో బైపీసీలో 1000 మార్కులకుగాను 972 మార్కులు సాధించింది. బ్రామిని తండ్రి ఆటో డ్రైవర్, తల్లి రోజువారి దినసరి కూలీ గా పనిచేస్తారు. తమ కూతురు మంచి మార్కులు రావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థికి గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్యరవి, గ్రామ పాలకవర్గం, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ దోమ పవన్, గ్రామ ప్రజలు విద్యార్థిని అభినందించారు.

ఇంటర్‌లో టీఎస్ఆర్‌జేసీ గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-నెక్కొండరూరల్

తెలంగాణలో మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నెక్కొండ మండలంలోని టీఎస్ఆర్జెసి విద్యార్థినిలు జిల్లా స్థాయి ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్‌గా నిలిచారు. తెలంగాణ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చింత రవీందర్ విద్యార్థుల ఫలితాలను వెల్లడించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సిహెచ్ క్లోసీన 985 మార్కులు, ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో కందిరీతిక 985 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో తేజస్వి 464 , దేవులపల్లి పూజిత 464, కొత్త సౌమ్య 464, బైపీసీ విభాగంలో అన్న శృతి 434, పి.రమ్యశ్రీ 433మార్కులు సాధించి పాఠశాల తో పాటు జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతి విభాగంలో విద్యార్థినీలు ఉత్తమ ఫలితాలు సాధించారని, టాపర్లు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీలను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం అభినందించి ప్రశంసించారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ


నవతెలంగాణ-కాజీపేట



తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు మంగళవారం విడుదల కాగా ఫలితాలలో కాజీపేట మండలం మడికొండ నందు గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ డి ఉమామహేశ్వరి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మడికొండ గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక గ్రేడ్లు సాధించడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 78 మంది విద్యార్థినీలకు 69 మంది ఎ గ్రేడ్ సాధించగా, ప్రథమ సంవత్సరంలో 76 మంది విద్యార్థులలో 61 మంది ఏ గ్రేడ్ సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థి శ్రీనిధి, రక్షిత, బైపిసి జమున, మొదటి సంవత్సరంలో ఎంపీసీ ఎండి.షాహిని, ఎం.రక్షిత, భవాని ప్రసన్న, విన్నీ, బైపీసీలో పూజిత, రవళిలు కళాశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచారన్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వరంగల్ డీసీవో ఎస్.విద్యారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే విద్యార్థుల మానసిక ఎదుగుదల

నవతెలంగాణ-హసన్‌పర్తి



క్రీడలతోనే విద్యార్థుల మానసిక ఎదుగుదల సాధ్యమని హసన్‌పర్తి అడ్మిన్ ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఆవరణలో డ్రిస్టిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత బాక్సింగ్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లైతే గెలుపుఓటముల పట్ల సమదృష్టి కలిగిఉన్నతస్థాయిలో రాణించగలరన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గురు మూర్తి శివకుమార్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, శీలం పృథ్వీరాజ్, పార్థసారథి,తాళ్ల శ్యామ్‌సుందర్, ఈసూబ్, మలయ్య పాల్గొన్నారు.

స్వీపర్ కుటుంబానికి ఉపాధ్యాయుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోఅ టెండర్, నైట్ వాచ్మెన్ స్వీపర్‌గా వి ధులు నిర్వర్తించిన మందమల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. ఆ పాఠ శాలలో 2018 నుండి 2021 వర కు పని చేసిన ఉపాధ్యాయులు విషయం తెలుసుకొని రూ.8వేలు జమ చేశారు. మంగళవారం ఉపాధ్యాయులు కుమారస్వామి, చంద్రయ్య, ఇషాక్ అలీసందర్శించి మల్లయ్య భార్య సారమ్మను పరామర్శించి, రూ.8వేలు నగదు ఆర్థికసహాయం అందించారు. వారి వెంట ఎస్ఎంసి చైర్మన్ కోగీల రవీందర్ పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య'పై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-శాయంపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అంగన్వాడి టీచర్లకు సూచించారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొన్నారు. మిషన్ వాత్సల్య పథకం కోసం గ్రామ పరిధిలోని 24 మంది అనాధ పిల్లలు దరఖాస్తు చేసుకోగా సమావేశంలో దరఖాస్తులను పరిశీలించి గ్రామ కమిటీ తీర్మానం చేశారు. అర్హులైన అనాధ పిల్లలను మిషన్ వాత్సల్య పథకంలో ఎంపిక చేసి తీర్మానం చేసి జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని సర్పంచ్ రవి అన్నారు. ఈ పథకంలో ఎంపికైన బాలలకు కేంద్ర ప్రభుత్వం 60శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భాగస్వామ్యంతో నెలకు రూ.4వేలు బ్యాంకు ఖాతాల్లో జమఅవుతాయన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, అంగన్వాడీ టీచర్లు జ్యోత్స్న, రత్నమాల, శ్వేత, రమ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ బాలికల ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయం బాలికలు ఎంపిహెచ్ డబ్ల్యు, సిఈసిలో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఆకుల సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిహెచ్ డబ్ల్యు ప్రథమ సంవత్సరంలో 24 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 20 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ప్రథమ స్థానంలో484/500 ఎస్ జాహ్నవి, ద్వితీయ స్థానంలో469/500 ఎస్.కావ్య. ద్వితీయ సంవత్సరంలో 31 మంది వి ద్యార్థులు పరీక్షలురాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రథమ స్థానం 981/1000 ఎల్ రాజేశ్వరి, ద్వితీయ స్థానం971/1000 ఎస్ వైష్ణవి ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. సిఈసి ప్రథమ సంవత్సరంలో 14 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా తొమ్మిది మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రథమ స్థానంలో459/500 బి.శ్రావణి, ద్వితీయస్థానంలో457/500 బి హేమలత, ద్వితీయ సంవత్సరంలో 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 18 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రథమ స్థానం965/1000 ఏ దీపిక, ద్వితీయ స్థానం 942/1000 బి.శృతి సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణతసాధించి ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆరుగాలం శ్రమించే రైతాంగ సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొని పని చేస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్‌లో మార్కెట్ కార్యాలయంలో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన పంటలను కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతన్న అభివృద్ధి కోసం ప్రభుత్వం శక్తివంచన లేకుండా కషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందిస్తామని అధైర్య పడవద్దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భరోసానిచ్చారు. అందరికీ డబుల్‌బెడ్ రూములు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దళారులను నమ్మి రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బొల్లబోయిన రాధా రవియాదవ్,రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్, వంగాల భగవాన్ రెడ్డి,కక్కెర్ల రాజు, ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, సర్పంచులు బీరం శ్రీలత,మచ్చిక యాదగిరి గౌడ్,ఎంపీటీసీల ఫోరం మండలం అధ్యక్షులు అర్షం వరుణ్‌గాంధీ,బయ్య రామరాజు,విద్యార్థి నాయకులు మధుకర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల కమ్యూనిటీ భవనాలను నిర్మించాలి

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలో కుల సంఘాల భవనాలను నిర్మించాలని దళిత ప్రజాసంఘాల జేఏసీ కోకన్వీనర్ కళ్లెపెల్లి ప్రణయదీప్ అన్నారు. మంగళవారం ఆర్అండ్‌బీ గెస్టు హౌజ్‌లో జేఏసీ కోకన్వీనర్ గుంటి వీరప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రణయదీప్ మాట్లాడుతూ ఇటీవల కుల సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో కాంగ్రేస్ నాయకులు పక్కదోవ పట్టిస్తూ వివాదాన్ని సృష్టిస్తున్నారన్నారు. కుల సంఘాల నడుమ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కోర్టుల్లో కేసులు వేయడం వల్ల నాలుగేండ్లు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కాకుండా పోయిందని ఇందుకు కాంగ్రేస్ నాయకులు బాధ్యత వహించాలన్నారు. కుల సంఘాల భవనాల నిర్మాణాలపై రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోకుడదన్నారు. కమ్యూనిటీ భవనాల నిర్మాణాలపై దళితప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి వాస్తవాలను తెలియజేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో జేఏసీ కోకన్వీనర్ కోట డేవిడ్, అందెరవి, తడుగుల విజయ్, మైసుశోభన్, బోయినినారాయణ,శ్రీకాంత్,యాకూబ్‌లు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్ అసోసియేషన్ నూతన కమిటీ

నవతెలంగాణ-హనుమకొండ



తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. హైదరాబాద్ డిక్కీ భవన్‌లోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ రౌత్ అజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు, కోశాధికారిగా జక్కని రాజేశం, ఉపాధ్యక్షునిగా బి.రాజేష్ ఎం.నీరజ, స్వాతి కార్యదర్శులుగా జి శ్రీకాంత్, సునీతవాణి, సహకార్యదర్శులుగా బిక్షపతి, చంద్రమోహన్, శిరీషలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రౌతు అజయ్‌కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రిన్సిపల్స్ అందరికీ కత్ఞతలు తెలిపారు. ఉద్యోగ సమస్యల కొరకు కృషి చేస్తానన్నారు.

హనుమాన్ మాలదారులకు ఇనగాల భిక్ష

నవతెలంగాణ-సంగెం

గీసుగొండ మండలం ఊకల్ లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మాలదారులకు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి మంగళవారం భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. హనుమత్ కపతోనే సర్వజగద్రక్ష అని,ఆంజనేయ స్వామి అనుగ్రహము ఎక్కడ ఉంటే అక్కడ విజయం సిద్ధిస్తుందన్నారు. గీసుగొండ, సంగెం మండలం గ్రామాల్లో ఉన్న హనుమాన్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లానాయకులు చాడ కొమురారెడ్డి, మాధవరెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతిమ్మ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంరం స్వామి, ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, కరుణాకర్, బిసీ సేల్ అధ్యక్షులు వజ్ర రాజు,ఎంపిటిసి భిక్షపతి యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్,దౌడు ప్రవీణ్, బూర్గుల వెంకటేష్, గుండెకారి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ఆర్‌డీఎఫ్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-పర్వతగిరి



మంగళవారం విడుదలైన ఇంటర్ 2023 ఫలితాలలో మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకుగాను బి.శిరీష కు 981 మార్కులు, పి.అనూష 978 మార్కులు, ఆర్.పూజిత 972 మార్కులు, బీ పి సి విభాగంలో 1000 కు గాను ఎస్.అస్మిత 976 మార్కులు, బి.స్వాతి 974 మార్కులు, సి హెచ్. వైష్ణవి 973 మార్కులు, సి ఈ సి విభాగంలో1000 మార్కుల కు గాను ఎ.అఖిల 950మార్కులు, ఎం.త్రివేణి 927 మార్కులు, ఆర్.పల్లవి 921 మార్కులు సాధించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కుల కుగాను సిహెచ్.మనీష 448 మార్కులు, ఎస్.అశ్విత 440 మార్కులు, డి. శ్రీహిత 431 మార్కులు. బి పి సి విభాగంలో 440 మార్కుల కు గాను పి. వైష్ణవి 423 మార్కులు, కె.అక్షయ 403 మార్కులు, కె.నవ్య 392 మార్కులు. సి ఈ సి విభాగంలో 500 మార్కులకుగాను టి. సాయి చరణ్ 476 మార్కులు, ఎం.అక్షయ 425 మార్కులు, జె.సంగీత 386 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ ఎ.జనార్ధన్, వైస్‌ప్రిన్సిపాల్ ఎ.రాజు, పి.యకాంబ్రం, పి.రమేష్, వి.శ్రీలత, బి.శ్రీరామమూర్తి, బి.బిక్షపతి, టి. సత్యనారాయణ, మైపాల్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, మౌనిక విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విభాగంలో ఎస్. మధుబాల 958 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో నిలవగా, కే.నవిత 957, శ్రావణి 948 మార్కులు సాధించారు. ఎంపీసీలో దివ్య 965, దీపిక 955, శ్వేత 953 మార్కులు సాధించగా, 15మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించి నట్లు స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బైపీసీలో వైష్ణవి 397 మార్కుల సాధించగా, ఎంపీసీలో అనూష 419, తేజస్విని 414 మార్కులు సాధించింది. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఉపాధ్యాయ బందం అభినందించారు.

సత్తా చాటిన పేదింటి విద్యార్థులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తమ లక్ష్యసాధనకు దిశగా తొలి అడుగు వేశారు మంగళవారం విడుదలైన ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలు మండల కేంద్రంలోని కేజీబీవీ, అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థినిలు సత్తా చాటారు. కార్పొరేట్ కళాశాలల కు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కేజీబీవీ స్పెషలాఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మీప్రసన్న అభినందించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడుతూ వి లక్ష్మి, బి మమత, శ్రీ వర్ష ప్రసన్న, పూజ, శ్రీ వర్ష, బి.నందు, మోడల్ స్కూల్ విద్యార్థులు పూజారి మనిషా, కందికొండ నవ్య, రాగారి శాలిని, ఎంపీసీలో ముగులోతు ధరణి ,ధారావత్ మౌనిక, మెరుగు శృతి, జరుపల అంజలి విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించడం హర్షణీయమనిఫలితాలలో పేదింటి విద్యార్థులు సత్తా చాటుకున్నారని, తల్లిదండ్రుల కష్టాన్ని పూర్తి చేసుకొని పట్టుదలతో ఉపాధ్యాయు లు సూచనల పాటించి పక్క ప్రణాళికతో పరీక్షలు రాసి విజయం సాధించారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్‌వీ కళాశాల ప్రభంజనం

నవతెలంగాణ-పరకాల



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో పట్టణంలోని ఎస్‌వి జూనియర్ కళాశాల అత్యధిక ఫలితాలతో ప్రభంజనం సృష్టించిందని కళాశాల అధినేత డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారిఅన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం సిఇసిగ్రూపులో కాజా జక్యుద్దీన్ 961 / 1000, మీర్జా అమనుల్ల బేగ్ 944/1000, బైపీసీ ద్వితీయ సంవత్సరం నుండి వంటేరు అనిత 817/1000 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించగా వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివాజీ గణేష్, రాజు, మధు, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో సత్తాచాటిన టీఎస్ఆర్‌జేసీ విద్యార్థినీలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని వంగర టీఎస్ ఆర్ జె సి బాలికల విద్యాలయ విద్యార్థినిలు అత్యంత ప్రతిభ చాటారు ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంనుండి పి.అఖిల 987 జే.సింధు, 981 జి.వశిష్ట, 980 మార్కులు బిపిసి నుండి ఎన్.ఉమా 977 ఎస్.సజ 968 మార్కులు సాధించారు మొదటి సంవత్సర ఫలితాల్లోకూడా చాలామంది విద్యార్థినీలు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందారు విద్యార్థినిలు ఇంటర్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ చూపడం పట్ల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

భారత మహిళా రెజ్లర్‌లను లైంగికవేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ల సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై కేంద్ర ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని రెజ్లింగ్ స్టేట్ మెడల్ క్రీడాకారుడు దామేరకొండ కొమురయ్య మంగళవారం ఒక ప్రకట నలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వ ద్ద ఏప్రిల్ 23 నుండి ధర్నా కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విదేశీ క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, స్వదేశీ క్రీడా ఆయన రెజ్లింగ్ క్రీడల పట్ల చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాకు రైతులు మద్దతు తెలుపుతున్నారన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకొని మహిళ రెజ్లర్ క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు.

ప్రతీ పనికి... ఆసెక్షన్ అధికారి రూటే సప'రేటు'...



- మట్టి తీయాలన్నా... బోరు వేయాలన్నా...
- డబ్బులు ముట్టాల్సిందే... లేదంటే కేసులు...
- అటవీ శాఖలో సెక్షన్ అధికారి అక్రమాలకు అడ్డులేదు
- ఉన్నతాధికారుల స్పందన లేకపోవడంపై అనుమానాలు



నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ మండలంలో ఏపని జరగాలన్నా అటవీశాఖ అనుమతులు తప్పని సరి. అదే ఒక సెక్షన్ అధికారి అక్రమార్జనకు పునాది అవుతోంది. ఎక్కడ ఎలాంటి పని జరిగినా తాను నిర్ణయించిన రేటు ప్రకారం డబ్బులు చెల్లించాల్సిందే లేదంటే పనులు అడ్డుకోవడం, కేసులు పెట్టడం, డబ్బులు ముడితే ఏం జరిగినా నిశబ్దం వహించడం అతని తంతు. మండలకేంద్రంలో ఎక్కడ విన్నా ఆసెక్షన్ అధికారి అక్రమార్జన చర్చలే.

మట్టికి రేటు...

నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలన్నా... ప్రస్తుతం ఉంటున్న ఇంటి ముందు మొరం పోసుకోవాలన్నా సెక్షన్ అధికారికి మామూల్లు ముట్టాల్సిందే. మట్టి రెవెన్యూ భూమిలో తీసినా తనకు వచ్చే మామూలు రావాలని లేదంటే మిషన్ సీజ్ చేస్తానంటూ బెదిరించడం, పనులు ఆపడం, మట్టి నడవాలంటే రోజుకు ఏడు వేల రూపాయలు తనకు ఇవ్వాల్సిందే. సరే అయినా ఇద్దాం అనుకుంటే తనకు నచ్చిన జెసిబి మిషన్ వాడాలని కండిషన్లు. ఇటు మట్టి తీసే వారి వద్ద,జేసిబి మిషన్ నడిపే వారి వద్ద కమీషన్లు తీసుకోవడం దీంతో 400 కు పోసే మొరం ట్రిప్పు ఒక్క సారిగా 800 నుండి వెయ్యి వరకు పెరిగింది. దీంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వల్లే మొరం రేటు విపరీతంగా పెరిగిందని మండలంలో చర్చ సాగుతోంది. ఇటీవల పోలీస్‌స్టేషన్‌లో జరిగిన పంచాయతీలో ఎఫ్ఎస్ఓ మామూలు విషయం వచ్చి ఎస్సై ఆరా తీసినట్లు సమాచారం.

బోరు వేయాలంటే పది వేలు...

మిషన్ భగీరథ నీరు చాలీ చాలక ఇంటివద్ద బోరు వేయాలనుకున్నా, పంట ఎండి పోతుందని పొలం వద్ద రైతు బోరు వేసుకోవాలనుకున్నా పది వేలు సెక్షన్ అధికారికి ముట్టాల్సిందే. అది రెవెన్యూ అయినా..? ఎన్ క్లోసర్ అయినా..? లేదంటే బోరు బండి సీజ్ చేస్తా అంటూ బెదిరింపులు. ఇటు సదరు అధికారికి కమీషన్లు ఇవ్వడంతో పాటు ఫారెస్ట్ శాఖ ద్వారా వన్య ప్రాణుల తాగు నీటి కోసం బోరు ఉచితంగా వేయాలి అని డిమాండ్‌లు వేస్తావా లేదంటే బోరు బండి తీసుకుని వెళ్లిపో అనివార్నింగ్‌లు ఇస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

పనులు చేయించుకుని బెదిరింపులు...

అటవీ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీలకు మట్టి, ఇసుక తోలడానికి జేసీబి, ట్రాక్టర్లతో పనులు చేయించుకోవడం, ప్లాంటేషన్ మద్యలో దున్నడానికి ట్రాక్టర్లను ఉపయోగించుకుని డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇతను డబ్బులు ఇవ్వక పోవడంతో ఒకరు ఎఫ్‌డిఓ వద్దకు వెళ్లినట్లు సమాచారం. అయినా సగం డబ్బులు ఇచ్చి మిగతావి మరిచిపో అని చెప్పినట్లు తెలిసింది. ఇదే తరహాలో మరో ట్రాక్టర్ యజమానికి సుమారు లక్ష రూపాయలు ఇవ్వకుండా నువ్వు ఫారెస్ట్ భూముల్లో దున్నడం లేదా వీటి గురించి మరిచిపో అని చెప్పినట్లు సమాచారం.

నగదు అయితే నేరుగా... ఆన్లైన్ మరో వ్యక్తికి...

ఎఫ్ఎస్ఓ తీసుకునే మామూళ్లు నగదు అయితే నేరుగా తీసుకోవడం ఆన్లైన్ పేమెంట్ ఆయితే నర్సరీలో పని చేసే ఒక అమాయక యువడి అకౌంట్‌కు చేయించుకుంటున్నట్లు చర్చ సాగుతోంది. ఈ తతంగమంతా కొత్తగూడ రేంజ్ కార్యాలయంలో చర్చ జరుగుతున్నా ఎఫ్ఆర్వో, ఉన్నతాధికారులు స్పందించక పోవడం పై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా విచారించి తగిన చర్యలుతీసుకుంటామన్నారు.

రుణమాఫీ పై ఉసెత్తని ప్రభుత్వం

అసలు రుణానికి మూడింతలు పెరిగిన అప్పు - దగ్గర పడుతున్న ప్రభుత్వ పరిపాలన పదవీకాలం - ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ సెంటిమెంటు పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, మొదటిసారి రైతుల రుణమాఫీ విడతలవారీగా చేసింది. అప్పుడు విడతలవారీగా ఇచ్చిన అప్పు వడ్డీకే సరిపోయింది. నీళ్ల, నిధులు, నియామకాలు పేరుతో రెండోసారి అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ లక్ష రూపాయల వరకు చేస్తానని ఆశలు పెట్టి అధికారంలోకి వచ్చింది.కాగాగత రెండు సంవత్సరాలుగా 25000 రూపాయలు మొదటి సారి, కొంతకాలం క్రితం మాఫీ 50000 రూపాయల చొప్పున రుణమాఫీ చేస్తున్నట్లు చెప్పినను ఇంత చిన్న మొత్తం అప్పు ఉన్న రైతులు చాలా తక్కువ ఉండడంతో పెద్దమొత్తం రైతులకు జరిగిన ప్రయోజనం ఏమి లేకుండా పోయింది. కాగా ఇట్టి చిన్న మొత్తాలు మాఫీ అయినా రైతులకు కూడా తిరిగి ఇచ్చిన దాఖలాలు కూడా అరుదుగానే కనిపిస్తున్నాయి. రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందన్న ఆశతో బ్యాంకుల్లో రైతులు అప్పులు కట్టలేదు. ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు డబ్బులు బ్యాంకుల్లో రైతుల అప్పు వడ్డీ క్రింద తీసుకుంటున్న సందర్భాలు కూడా నెలకొంటున్నాయి. ఇతర అవసరాల కొరకు ఆర్థిక పరమైన విషయాల కొరకు బయట ఎక్కడికి వెళ్ళినా సిబిల్ స్కోర్ అడుగుతున్నారు.ఇక్కడ రైతు రుణమాఫీ కానీ కారణంగా అప్పు పెండింగ్‌గా ఉండడముతో సిబిల్ స్కోర్ పడిపోయిన సందర్భాలు నెలకొంటు న్నాయి. దీని ద్వారా ఆర్థికపరమైన ఎటువంటిలావాదేవీలు ప్రైవేట్ రంగంలో కూడా కొనసాగించ లేకుండా పోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో బ్యాంకులవారుమహిళా సంఘాల రుణము తీసుకున్నప్పుడు రైతు రుణమాఫీ చెల్లిస్తేనే అంటే ఆ కుటుంబంలోని వ్యక్తి రైతు అప్పు కడితేనే మహిళా సంఘాల అప్పు మంజూరి చేస్తామంటున్నారని మహిళలు వాపోతున్నారు.

తెలంగాణ ధనిక రాష్ట్రమన్న ప్రభుత్వం రుణమాఫీ చేయుటకు ఇంత కాలం ఉసెత్తకుండా ఉండడం రైతుల నడ్డి విరిచే విధంగా ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. 2018లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పరిపాలన కాలపరిమితి కొద్ది నెలలు ఉండడంతో ఇంకెప్పుడు రుణ మాఫీ అన్న ప్రశ్న రైతుల్లో తలెత్తుతున్నది. రుణమాఫీ సమస్య రానున్న ఎన్నికల్లో తప్పక ప్రభావం చూపుతుందని గ్రామాల్లో చర్చ జరుగుతున్నది. ప్రభుత్వం స్పందించి ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఒకే విడతలో పూర్తిగా రుణమాఫీ చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

రైతుల మోసగించిన ప్రభుత్వం : రాపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



తెలంగాణ ప్రభుత్వం రైతుల మోసగించి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విడతలుగా రుణమాఫీ చేయడం వల్ల ఇచ్చిన మాఫీ వడ్డీకే సరిపోయింది. రైతు అప్పు మూడింతలు అయింది. అప్పు కట్టక పోయేసరికి రైతుల ధాన్యం డబ్బులు కూడా రుణమాఫీ కింద బ్యాంకు వా రు రికవరీ చేసుకుంటున్నారు. రైతుకు బ్యాంకులు అప్పులు ఇవ్వలేక, బయట తెచ్చిన ప్రైవేటు అప్పు కట్టలేకసతమతమవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు ఒకే విడత మాఫీ చేయాలి.

రైతులను ఇబ్బంది పెడితే ఎన్నికల ద్వారా తగిన తీర్పు ఇస్తారు : చిట్యాల సోమన్న, సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు



ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఒకే విడతలో పూర్తి రుణమాఫీ చేయాలి. వ్యవసాయం అంటే దండుగా కాదు పండుగగా చేస్తాం. రైతులు రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే అమలు చేయాలి. లేదంటే రానున్న ఎన్నికల్లోప్రజలు వడ్డీ అసలు కలిపి ప్రభుత్వానికి ఓటు ద్వారా తీర్పిస్తారు. కేసీఆర్ సీఎం అయితే రైతుల బాధలు తీరుతాయని రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నిజంగా తెలంగాణ రైతులను ఆగం చేస్తున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.

త్వరలోనే రుణమాఫీ చేస్తాం : నల్ల నాగిరెడ్డి, ఎంపీపీ పాలకుర్తి



ఇటీవల కురిసిన వాన వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వడం కొరకు 5,6 వందల లక్షలు రైతులకు నష్టపరిహారం ఇవ్వవలసి వస్తున్నది. దీనివల్లరైతులకు రుణమాఫీ చేస్తానన్న ఆలోచన కొద్దిగా ఆలస్యం అవుతున్నది. త్వరలోనే రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రుణమాఫీ తప్పక తెలంగాణ ప్రభుత్వం చేస్తుంది. ఇందులో రైతులు ఆధైర్య పడవలసిన పని లేదు. రైతు రుణమాఫీ చేయుటకు ప్రభుత్వం ఉత్సాహంగా ఉంది. సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీ తప్పక అమలు చేస్తారు.

ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇంటర్ ఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరం 119 మంది విద్యార్థులకు 94 మంది ప్రతిభ కనబరచి పాసయ్యారని 80శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 19 మందికి 116 మంది ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించినట్లు ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం జనరల్ 74 మందికి 49 పాస్ కాగా 66 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 68 మందికి 62 మంది పాస్ కాగా 91శాతం ఉత్తీర్ద సాధించారు. వృత్తి విద్య కోర్సులు ప్రథమ సంవత్సరం 50 మందికి 42 మంది పాస్ కాగా 84శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 66 మందికి 61 మంది పాస్ కాగా 92 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ పోకుల సదానందం తెలిపారు.ఈ సందర్భంగా ఆయా కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులను అభినందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన,ల్యాబ్ ఉచిత పాఠ్య పుస్తకాలు స్టడీ అవర్స్ పెట్టి విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని తెలిపారు. ఎక్కడికో పోయి ప్రవేటు కళాశాలలో జాయిన్ ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకూడదని తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో సమైక్య ప్రభంజనం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో స్థానిక సమైక్య జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర జిల్లా స్థాయిలో ర్యాంకులతో ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల కరస్పాండెంట్ అడ్డగోడ కల్పనా నరేష్ తెలిపారు. ఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో ఎండి నేహా 980 రాష్ట్ర సైన్స్ సాధించిందని తెలిపారు. బైపీసీ సెకండియర్ విభాగంలో డి.అన్నపూర్ణ 971 సీసీ సెకండ్ ఇయర్ విభాగంలో ఎస్.ముఖేష్ 937 మార్కులు సాధించి టాప్‌గా నిలిచారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో విసాహిత్య 442 బీపీసీ విభాగంలో బి.గణేష్ 392, సీఈసీ విభాగంలో జి.నితీష్ 456 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో వికాస్ విజయదుందిభి...

ఇంటర్మీడియట్ ఫలితాలలో వికాస్ కళాశాల విద్యార్థులు విజయదుందిభి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు తెలిపారు. అదే స్ఫూర్తితో తమ కళాశాల విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శివ కుమార్ 933, సీఈసీలో ముప్పిడి వర్షిత 938, ఎంపిహెచ్‌డబ్ల్యుఎఫ్‌లో వాంకుడు అంకిత 938 మార్కులు సాధించే అగ్రస్థాయిలో నిలిచినట్లు తెలిపారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరంలో అజ్మీర ప్రియాంక 461, ఎంపిహెచ్‌డబ్ల్యుఎఫ్ విభాగంలో వల్లాల అనూష 439, ఎంపీసీ విభాగంలో ధరస్వతా అనిల్ 375, బైపీసీ విభాగంలో ఎండి నఫీజ 347, సీఈసీ విభాగంలో సంపంగి దివ్య 345 మార్కులు సాధించినట్లు తెలిపారు. విజేతలను కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గార్ల

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు.కళాశాల నుండి ఇంటర్ ద్వీతీయ సంవత్సరం విద్యార్థులు 110 మంది విద్యార్థులు హజరు కాగ 75 మంది విద్యార్థులు 68 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.ఉత్తీర్ణత సాధించిన వారిలో ఎంపిసి గ్రూప్‌లో టి.లహరి 946, ఎన్.త్రిష 922 మార్కులతో, బైపిసిలో జి.భూమిక 921, వి.మనోజ్ 901 మార్కులతో, హెచ్‌సిలో వి.హేమలత 753 మార్కులు, సిఇసిలో ఎస్.దివ్య 742 మార్కులతో ఉత్తీర్ణురాలైనట్లు తెలిపారు.ప్రథమ సంవత్సరం ఫలితాలలో 97 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగ 28 మంది 28శాతం ఉత్తీర్ణులై నట్లు తెలిపారు. ఎంపిసిలో జి.ఉషశ్రీ 398,జె.భార్గవి 391, పి.గౌతమ్ 381,ఎన్.సంధ్య 381 మార్కులతో, సిఇసిలో ఎ.రాజేష్ 349 మార్కులు సాధించినట్లు తెలిపారు. కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అధ్యాపకుల బృందం స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.అభినందనలు తెలిపిన వారిలో అధ్యాపకులు ఆనంద్ కుమార్, బి.జోగ్య నాయక్,వి.రవీందర్,టి.నాగేశ్వరరావు,జి.రాంబాబు,ఎ.ప్రసాద్‌రావు,సిహెచ్ సత్యనారాయణ ఉన్నారు.



ఈనాడు దినం బాసట్టరం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

7
జయశంకర్-భూపాలపల్లి, ములుగు
బుధవారం 10 మే 2023

సంక్షిప్త వార్తలు............



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
కాటాపూర్ సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ

నవతెలంగాణ- తాడ్వాయి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ అన్నారు. మండలంలోని కాటాపూర్‌లో మంగళవారం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని, సీఈవో స్వాతితో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని, ఏ వన్ గ్రేడ్‌కు రూ.2060, బి గ్రేడ్ ధాన్యంకు రూ.2040కు కొనుగోలు చేస్తుందని అన్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారం లాలయ్య, నర్సాపూర్ సర్పంచ్ నరసింహస్వామి, మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి సతీష్, నాయకులు దిడ్డి మోహన్‌రావు, పులి రవిగౌడ్, దానక నరసింహారావు, ముత్తినేని లక్ష్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణుడు రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెడితే విగ్రహం ధ్వంసం చేస్తాం : బీవైఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఖమ్మం జిల్లా కేంద్రంలో లాకారం చెరువు వద్ద శ్రీ కృష్ణుడు రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడమంటే యాదవుల మనోభావాలను దెబ్బతీయడమేని, ఎన్టీఆర్‌కు కృష్ణుడి రూపం పెట్టడం లాంటి వికృత చేష్టలని బారత యాదవ సమితి రాష్ట్ర (బివైఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విగ్రహం పెట్టడం మానుకోకుంటే చలో ఖమ్మం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

వీఓఏల నిరవధిక సమ్మె @ 23వ రోజు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ జిల్లా కలెక్టరెట్ వద్ద వీఓఏలు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె మంగళవారం 23వ రోజు కొనసాగింది. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వీఓఏ నాయకులు సజన్, అవినాష్, అనిల్, రాజమణి, స్వరూప, శ్రీమన్, రాజేష్ హెచ్చరించారు. అనంతరం జిల్లా నాయకులు సజన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమతో అనేక పనులు చేయించుకుంటూ తమను చిన్న చూపు చూస్తుందని పేర్కొన్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని, గౌరవేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆంజనేయస్వాములకు మహా అన్నదానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం బోనాల ఉమా రాజమౌళి దంపతుల కుమారుడు బోనాల ప్రబోదన్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలాధారణ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ప్రారంభించారు. మొదట ఆలయంలో ప్రధాన అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజలు నిర్వహించారు. దూడపాక శంకర్ ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, గుర్రం తిరుపతి గౌడ్ కట్కూరి శ్రీనివాస్ సుంకరి సుధాకర్ రెడ్డి వరంగంటి కష్ణ గౌడ్ జోడు ప్రదీప్ ఓదాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన

నవతెలంగాణ -మహాముత్తారం

మాహముత్తారం మండలం లోని పెగడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి మంగళవారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ పుట్ట మధు ఆదేశం మేరకు పెగడపల్లి పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. దళిత సంఘాలు పాల్గొన్నాయి.

విగ్రహ ప్రతిష్టాపనకు రావాలని ఎమ్మెల్సీకి ఆహ్వానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం గ్రామంలో జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ కంఠ మహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకకు ముఖ్య అతిధులుగా రావాలని మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, భూపాలపల్లి జిల్లా గౌడ సంఘం నాయకులు మారగాని సదానందం గౌడ్, ఎంపీటీసీ మారగాని శ్రీనివాస్ గౌడ్, మారగాని చందు గౌడ్, మైలారం గౌడ సంఘం అధ్యక్షులు పబ్బ సదయ్య గౌడ్, కుమారస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై తాజొద్దిన్‌కు బీఆర్ఎస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్‌ను ఆయనజన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనా రాయణ, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి కోగిల మహేష్, ములుగు మండల యువజన విభాగం అధ్యక్షులు బైకాని సాగర్, మంగపేట పిఎసిఎస్ డైరెక్టర్ చిట్టిమల్ల సమ్మయ్య,మంగపేట మండల ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు శ్రీహరి పాల్గొన్నారు.

ఈఎంఆర్ సంస్థ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ - ములుగు

ములుగు, జిల్లాలో ఈఎంఆర్ఐ 102 సంస్థలో ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 11వ తేదీ నుండి ధరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శివకుమార్ , జిల్లా ఎగ్జిక్యూటివ్ మేరుగు నరేష్ కుమార్ లు మంగళవారం తెలిపారు. ధరఖాస్తు చేసుకోవాలని అనుకునే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్స్ సెట్టు తీసుకురావాలని తెలిపారు. 10వ తరగతి పాసై, 23 నుండి 35 సంవత్సరాలు కలిగిఉండాలన్నారు. ఎల్ఎంవి కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూ హనుమకొండ కలెక్టరేట్ జీవీకే ఈఎంఆర్ఐ 108 కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఇంకా పూర్తి వివరాలకు 9121232224, 9154269788 నంబరుకు సంప్రదిం చవచ్చని తెలిపారు.

జర్నలిస్ట్ రాజుపై దాడి అమానుషం : జర్నలిస్టు సంఘాలు

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పాత్రికేయుడు వ్యాంసాని రాజుపై సోమవారం దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటం అమానుషం అని, నింధితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పలు జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి జర్నలిస్టులు ర్యాలీగా బయలుదేరి జయ శంకర్ సార్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు బొడ్డు వంశీ కృష్ణ , నాగపూరి శ్రీనివాస్‌గౌడ్, సామంతుల శ్యామ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్ట్ రాజుపై పథకం ప్రకారం దాడి చేయడాన్ని ఖండించారు. మొగుళ్లపల్లి పీహెచ్‌సీ వైద్యురాలు విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో కొద్దిరోజుల క్రితం వార్త రాశారని, మనసులో పెట్టుకొని వైద్యురాలి భర్త మరికొంత మందితో కలిసి దాడిచేయడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర పోరాటం చేసే జర్నలిస్ట్ లపై దాడులు చేయంచడం సిగ్గుచేటు అన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కాకతీయ ప్రెస్ క్లబ్ అడహక్ కమిటీ, బీసీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, టీయూడబ్ల్యూజే (ఐజేయు), టీయూడబ్ల్యూజే (హెచ్ 143), టి యుడబ్ల్యూజేఎఫ్, తదితర యూనియన్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ దివాకరకు ఫిర్యాదు చేశారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటున్నాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ ల నాయకులు, జర్నలిస్టులు ఎర్రం సతీష్ కుమార్, పావుశెట్టి శ్రీనివాస్, రాచర్ల ప్రభాకర్ ,జల్దీ రమేష్, అంబాల సంపత్, ఎడ్ల సంతోష్, కడపాక రవి, పసుపుల రాజు, టివి సమ్మయ్య, పల్నాటి రాజు, బండారి రాజు, కొల్లోజు రంజిత్,రజినీకాంత్, బొమ్మన బోయిన పద్మ, మేచినేని పూర్ణచందర్ రావు, సుమన్, పవన్, తోట శ్రీనివాస్, రవి, శ్రీశైలం, ఇమ్రాన్, రాజు, జగన్, సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం....అపార నష్టం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్, రుద్రారం,కొండంపేట,ఎడ్లపల్లి,తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో మంగళవారం సాయంత్రం అకాల గాలివాన బీభత్సవాన్ని సష్టించింది. దీంతో వరి, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి పోసిన ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. పొలాల్లో కోతకు వచ్చిన వరి గింజలు రాలడమే కాక పొలాలు నేలవాలాయి. మామిడి కాయలు రాలాయి. గాలి బీభత్సంతో ఇంటి గోడలు కూలిపోయి, రేకుల ఇండ్ల పై కప్పులు లేచిపోయాయి.మల్లారం గ్రామంలో ఓ తాటి చెట్టుపై పిడుగు పడటంతో తాటిచెట్టుపై మంటలు చెలరేగాయి.మొత్తం మీద ఆర్థికంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆర్థికంగా పంటలు నష్టపోయిన రైతులను, ఇంటి పై కప్పులు ధ్వంసమై నష్టపోయిన ఇంటి యజమానులను ప్రభుత్వం సంబంధించిన అధికారులచే సర్వేలు నిర్వహించి ఆర్థికంగా ఆదుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నష్టపరిహారం రైతు ఖాతాల్లో జమచేయాలి
భారత రైతు కూలి సంఘం ధర్నా

నవతెలంగాణ - ములుగు



అకాల వర్షాలు, వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం రూ.10వేలను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్‌కు వినతిపత్రం సమ ర్పించారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొగిలి ప్రతాప్ రెడ్డి, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ పాల్గొని మాట్లాడారు. పంట నష్టపరిహారం కింద ఎకరానికి మొక్క జొన్నకు 20 వేల రూపాయలు, వరి పంటకు 25 వేల రూపాయలు, మిర్చి పంటకు 50 వేల రూపాయలు, పత్తి పంటకు 40 వేల రూపాయలు, మామిడి తోటకు, ఇతర పండ్ల తోటలకు 75వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రుణాలను రద్దు చేయాలని, సమగ్ర పంటల నష్టపరిహారం, బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. తడిసిన పంట లకు మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరారు. కౌలు, పోడు రైతులకు పంట నష్టపరి హారంతో సహా అన్ని పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలు తక్కువ ధరకు అమ్ముతున్న రైతులకు క్వింటాల్ రూ.300 చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వాలని, పోడు రైతుల కు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. ములుగు జిల్లా వెంకటాపుర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామ పరిధి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 105లో ఉన్న 134 ఎకరాల 34 గుంటల భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి సాంబయ్య, మామిడి నరసింహా రాములు, గోపు రాజన్న, అల్లాడి వెంకన్న, జక్కుల పద్మక్క, పరుష రాజయ్య, నరసయ్య, కే సాంబయ్య, దుర్గయ్య, లాలు, బద్రన్న, మంద రమ, బొమ్మేడి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుని మొఖం చాటేసిన కార్యదర్శి !
సఫాయి కార్మికుడు సమ్మయ్య ఆవేదన

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలో గతంలో విధులు నిర్వహించి, ప్రస్తుతం కాటారం మండలం ధన్‌వాడ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శి శంకర్ తనను మోసం చేశాడంటూ సపాయి కార్మికుడు ఇందారపు సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడు మంగళవారం విలేకరుల సమావేశంలో కన్నీరుమున్నీరై తన గోడు వినిపించాడు. తాడిచెర్ల పంచాయతీ కార్యాలయంలో తన తండ్రి ఇందారపు రాజపోచం 25 సంవత్సరాలు రూ.500 వేతనం నుంచి రూ.1200 వేతనం వరకు సపాయి కార్మికునిగా పని చేసినట్లు చెప్పాడు. ఆరేళ్ళ క్రితం తన తండ్రి అనారోగ్యంతో మరణించగా తన తల్లి ఇందారపు ఎల్లమ్మను సపాయి కార్మికురాలిగా జాయిన్ చేసినట్లు తెలిపాడు. నెల రోజులు పనిచేసిన తరువాత తన తల్లి చెవిటి (వికలాంగు రాలని) అప్పటి అధికారులు,ప్రజాప్రతినిధులు తొలగించడంతో తాను విధుల్లో చేరినట్లు చెప్పాడు. తను మూడు నెలలు పని చేసిన క్రమంలో ఆరోగ్యం బాగలేకపో వడంతో తిరిగి రెండు నెలలు విధుల్లో చేరి పని చేస్తున్నట్లు చెప్పారు. వంశోద్ధారకుడిగా తాను ఉద్యోగం చేస్తున్న నేపథ్యంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పూర్తి వేతనం రూ.8,500 ఇవ్వ కుండా రూ6వేలు, అదికూడా 5 నెలల జీతం ఇచ్చి, ఇప్పటికి 8 నెలల జీతం రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. జీతం విషయాన్ని మూడు నెలల క్రితం కార్యదర్శి శంకర్‌ను సంప్రదించగా రూ.20 వేలు లంచం ఇస్తే నీకు పూర్తి జీతం తోపాటు ఉద్యోగాన్ని ఆన్ లైన్‌లో నమోదు చేస్తానని చెప్పడంతో రూ.10 వేలు లంచం ఇచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం కార్యదర్శి మొఖం చాటేశాడని ఆరోపించాడు. సదరు కార్యదర్శిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరాడు.

తూనికాకు కూలీలకు నగదు చెల్లించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ -తాడ్వాయి



ఏజెన్సీలో గిరిజనులు గిరిజనేతరులు మూడో పంటగా భావించే తునికాకు డబ్బులను కూలీల అకౌంట్లో జమ చేయకుండా నగదు రూపేనా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షుడు దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవేందర్ మాట్లాడుతూ యేటా తునికాకు సీజన్‌ను పంటగా భావించి రాత్రిబవళ్లు కష్టపడి ఆకు సేకరిస్తారన్నారు. కూలీల డబ్బులను బ్యాంక్ ఖాతాల్లో జమ చేసే నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో డబ్బులు జమచేయడం వల్ల బ్యాంక్ అధికారులు కొర్రీలు పెట్టి, బ్యాంకు రుణాల కింద జమ చేసుకుంటారని అన్నారు. గతంలో మాదిరిగా నగదు రూపేనా కూలీల చేతికే అందించాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీక రించకుండా విధుల్లో చేరాలని షరతులు విధించి భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని మండిపడ్డారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, సర్పంచ్ ఇర్స సునిల్ దొర, డైరెక్టర్లు యానాల సిద్దిరెడ్డి, జగదీష్, నాయకులు చక్రపాణి, లక్ష్మయ్య, సదానందం, మహిపాల్, ఇర్స సూర్యనారాయణ, ముత్తయ్య, రామారావు, సూర్యకాంత్, కొండల్, రవీందర్ ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి సర్పంచ్ చందాకుమార్ సస్పెండ్
బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు



మల్లంపల్లి సర్పంచ్ చందా కుమార్‌ను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తు న్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ ఆదేశాల మేరకు మల్లంపల్లి గ్రామ తీర్మానం మేరకు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఆర్థిక అవినీతికి పాల్పడుతున్న చందా కుమార్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. నిధుల దుర్వినియోగం సమాచారం అధిష్టానం వద్ద ఉందన్నారు. పార్టీ కార్యకర్త లను, నాయకులను కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. వ పల్లె ప్రగతి, ఇతర కార్యక్రమాలలో అధికార దుర్వినియోగం చేస్తూ ధనార్జనే ధ్యే యంగా పెట్టుకున్నందునే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఆయన ప్రవర్తన మార్చుకోవాలని పార్టీ చాలా సార్లు అవకాశాలు ఇచ్చిందని ఆయన తీరు మారకపోవడంతో సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాచర్ల ప్రభాకర్, గొర్రె సమ్మయ్య, రాజ్యలక్ష్మి - రమేష్ రెడ్డి, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ కోగిల మహేష్, ములుగు పట్టణ కమిటీ అధ్యక్షులు చెన్న విజయ్, ములుగు మండల యువజన విభాగం అధ్యక్షులు బైకాని సాగర్, మల్లంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చిదర సంతోష్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్,జిల్లా సీనియర్ నాయకులు నారొజు హరినాద్, గరిక రఘు, బత్తోజు ద్రోణాచారి, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి, మల్లంపల్లి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు గొర్రె కుమారస్వామి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మొర్రి రాజు యాదవ్, సీనియర్ నాయకులు ఎంపెళ్ళి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతోంది. 6వ రోజు మంగళవారం చౌకిదార్ చౌరస్తా నుండి సీసీ బ్యాంక్ రాజీ రెడ్డి ఇంటి వరకు రోడ్డుపై మేట వేసిన మట్టి ఇసుక,రాళ్ళ,చెత్త చెదారం,డ్రైనేజీలోని మురుగు,రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించారు. ప్రజల్లో మార్పు తీసుకరావడమే ప్రధాన లక్ష్యంగా వాడల్లో రోడ్లు,డ్రైనేజీలు శుభ్రం చేయడం జరుగుతుందని, మన ఇల్లు పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యంగా ఉంటామని సర్పంచ్ అన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రజల మేలుకోరే ఊరు వాడ పరిసరాలు శుభ్రం చేస్తున్నామని, ప్రజలు సహకరిస్తే అందమైన గ్రామంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అభిమానులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెదిరించడం ప్రభుత్వానికి తగదు
ప్రజా సంఘాల జెఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ - ములుగు



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తొలగిస్తామని బెదిరించడం ప్రభుత్వానికి తగదని ప్రజా సంఘాల జెఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె మంగళవారం 12వ చేరుకోగా కెసిఆర్ ఈరోజు సాయంత్రం ఐదు గంటల లోపు ఉద్యోగంలో చేరాలని కెసిఆర్ అల్టిమేట్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన విషయమని బిక్షపతి గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా సమ్మెలో పాల్గొని బిక్షపతి గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నోటీసులకు భయపడే అవసరం లేదని, గతంలో ఆర్టీసీ కార్మికులను ఫీల్డ్ అసిస్టెంట్లను వీఆర్ఏలను ఈ విధంగానే బెదిరించారని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వారిని చర్చలకు పిలవకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా వీధుల్లో చేరాలని తెలంగాణ ప్రభుత్వం అనడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఉద్యోగం తీసివేయడానికి సీఎంకు హక్కు లేదని, సమ్మె చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పోడు భూముల సమస్య, పింఛన్లు, శానిటేషన్, సర్వేలు, ఇంటి పనులు వసూలు చేయడం ప్రతి గ్రామ సమస్యలు ప్రతి ప్రభుత్వ పథకం ఇలా ఈనేక పనులు చేస్తున్నారని అన్నారు. నాలుగు సంవత్సరాల ప్రొఫెషనల్ కాలాన్ని సర్వీస్ లో కలపాలని డిమాండ్ చేశారు.సంఘం రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.

బెదిరింపులకు గురిచేస్తే ఊరుకునేదీ లేదు : బీజేపీ

నవతెలంగాణ - కాటారం

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విధుల్లో చేరకపోతే తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు గురిచేస్తే ఊరు కోనే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు, మంథని నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం లోని ఎంపీడీఓ కార్యాలయం ముందు 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సునీల్ రెడ్డి మద్దత్తు తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లని నెరవెర్చాల్సింది పోయి తొలగిస్తామనడం సరికాదన్నారు. గ్రామాలలో వీరి కృషి వల్లే జాతీయ స్థాయిలో 12 అవార్డులు వచ్చాయని, గతంలో సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీలనే వారు అడుగుతున్నారని గుర్తు చేశారు. వారి డిమాండ్ లు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి, ఎం పీ టీ సీ అర్చిన్ ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్ర ప్రసాద్, అంకయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



ములుగు జిల్లా కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ
జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని

నవతెలంగాణ - ములుగు

మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ములుగు జిల్లాలోని అన్ని కేజీబీవీలు ఉత్తమ ఫలితాలు సాధించాయని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. సదరు విద్యార్థులను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్, ఉపాధ్యాయ బృందాన్ని మంగళవారం ఆయన అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికిగాను 177మంది విద్యార్థులు హాజరు కాగా 168మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణత శాతం 82.14, అలాగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం 160 మంది విద్యార్థులకు గాను 154 మంది విద్యార్థులు హాజరు కాగా ఉతీర్ణత శాతం 93.5 నమోదైందన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ రమాదేవి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.



8 -ఇంక్లైన్ హమాలి సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి సింగరేణి 8 ఇంక్లైన్ హమాలీ యూనియన్ అధ్యక్షులుగా కుక్కముడి రమేష్ ం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మారెపెల్లి నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా అంబటి శ్రీను, కోశాధికారిగా జంగిలి మల్లయ్య, కార్యదర్శిగా మిట్టపల్లి నర్సింగం, ప్రచారకార్యదర్శిగా మిట్టపల్లి తిరుపతి, ముఖ్య సలహాదారులుగా అంబటి స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పలు అభివృద్ధి పనులపై గ్రామసభ తీర్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని సూరారం మేజర్ గ్రామపంచాయతీ సమావేశం మంగళవారం సర్పంచ్ నాగులలక్ష్మారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. 12మంది మెంబర్లకు ఐదుగురు హాజరై గ్రామ అభివృద్ధికి ముఖ్యంగా మంచి నీరు, డ్రైనేజీ,తదితర సమస్యల పరిష్కారానికి పనులకు గ్రామ సభ తీర్మానం చేసి ఆమోదించారు. ఎంపీవో ప్రసాద్, ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి రవి సాగర్, మరో నలుగురితోపాటు కారోబాం రాజమౌళి పాల్గొన్నారు.



టిఎస్‌సీఎంఎంఎస్ ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ అండ్ మోనిటరింగ్ సిస్టం(టిఎస్సిఎంఎంఎస్) వెబ్సైట్‌ను జిల్లా సంక్షేమశాఖ అధికారిని ఈపి ప్రేమలత, రెవెన్యూ డివిజనల్ అధికారి కుతాటి రమాదేవి మంగళవారం ప్రారంభించారు. వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ అండ్ మోనిటరింగ్ సిస్టం(టిఎస్సిఎంఎంఎస్) ప్రారంబించారు. ఈ సిస్టం ద్వారా తల్లిదండ్రులు, సీనియర్ల సిటిజెన్ల పోషణ, సంక్షేమ(ఎండబ్ల్యూ పిఎస్సి) చట్టం, 2007, సంబంధిత రాష్ట్ర నియమాల ప్రకారం, మెయింటెనెన్స్ కేసులను ఫైల్ చేసే ప్రక్రియను పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించారని అన్నారు. వయోవృద్ధులు పోషణ భృతి కోసం https://tsseniorcitizens.cgg.gov.in ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయవృద్ధులను వేధించినా, హింసించినా, నిరాధారణకు గురి చేసినా వయోవృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఈపి ప్రేమలత, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, నరేష్, ఎఫ్ఆర్ఓ గణేష్ తదితరులు పాల్గొన్నారు.






కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్రపటానికి హెల్త్ అసిస్టెంట్లు మంగళవారం పాలాభిషేకం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 21 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న హెల్త్ అసిస్టెంట్లు (మగ) పర్మినెంట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని 30 మంది హెల్త్ అసిస్టెంట్ల్ 1 ఫార్మసిస్ట్ 2 ల్యాబ్ టెక్నిషన్స్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య చేతుల మీదుగా నేడు పర్మినెంట్ ఆర్డర్ కాపీలను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా హెల్త్ అసిస్టెంట్లు సిరిబొమ్మల భాస్కర్, దూడబోయిన రవి యాదవ్, మార్త రాజయ్య, వలపదాసు సదానందం, హరినాథ్, వెంకట్ రెడ్డి, భూక్య వెంకన్న, కష్ణ, లక్ష్మణ్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
8
జనగామ, మహబూబాబాద్
బుధవారం 10.05.2023

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అవుతాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రూ. 5 లక్షలు మంజూరు చేశారు. గ్రామానికి చెందిన ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మరబోయిన రాజు ఆధ్వర్యంలో మంత్రి నివాసంలో కలిశారు. ముదిరాజ్ ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి ఆలయ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయగా ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ముదిరాజ్ సంఘం సర్పంచ్ పిట్టల రాజు, విఘ్నేష్, సోమేశ్వర్, శ్రీకాంత్, సోంమల్లు, లక్ష్మీనారాయణ, సురేందర్, మురళీ ఉన్నారు.

క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

సమ్మర్ క్యాంపు నిర్వాహకులైన శిక్షకులకు అవసరమైన క్రీడా సామాగ్రిని కలెక్టర్ శివలింగయ్య మంగళవారం పంపిణీ చేశారు. కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 1 నుండి 31 వరకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనగామ పట్టణ పరిధిలో రెండు, రూరల్ పరిధిలో పది క్యాంపులు నిర్వహిస్తున్నామని, ఔత్సాహికులైన 14 సంవత్సరాలలోపు బాల,బాలికలు ఈ క్యాంపులో పాల్గొనవచ్చని, వాలీబాల్, సాఫ్ట్బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, మార్షల్ ఆర్ట్స్, ఫుట్బాల్, ట్రైక్వాన్, బాక్సింగ్ కీడాంశాలలో శిక్షణ పొందవచ్చని, ఈ క్యాంపులను బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలఅన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల అధికారి గోపాలరావు పాల్గొన్నారు.



స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

విద్యాశాఖ అధికారి రాము నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

పోటీ పరీక్షలకు స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి అని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణను ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ ముస్కు రి శ్రీనివాసరావు, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన కల్పించేందుకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్‌తోనే విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని, స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ఆంగ్లంలో కమ్యూనికేషన్స్కిల్స్ తప్పనిసరన్నారు. శిక్షణను నిర్వహిస్తున్న టీఎస్ యుటిఎఫ్ నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు వీరమల్లబాబయ్య,ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, జిల్లాకార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్,అకాడమిక్ సెల్ కన్వీనర్ తోట వెంకట్, మండల నోడల్ అధికారి ఎన్. యాకయ్య, చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నరసయ్య, బొమ్మెర ఎఫ్ఎసి హెచ్ఎం రామ్మోహన్‌రావు,జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కే.శ్రీనివాస్, యాదగిరి, రిసోర్స్ పర్సన్స్ కనకయ్య, విక్రమ్, శాగ నరసయ్య పాల్గొన్నారు.

ధాన్యపుగింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

పాలకుర్తి సొసైటీ చైర్మన్ అశోక్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దర్దేపల్లి, కొండాపురం, మల్లంపల్లి, వావిలాల గ్రామాల్లో పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.అధికారులు ధాన్యం కొనుగోల్ల విషయంలో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తాలు లేకుండా, మ్యాచ్చర్ వచ్చే విధంగా చూసుకోవాలని, తేమ 17 శాతం మించరాదన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.అధికారులు సూచించిన విధంగా తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గింజా కొనుగోలు చేస్తుందని, మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

డీఆర్డీఓ రామ్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ప్రతిభను కనబరచాలని డిఆర్డిఓ గూడూరు రాంరెడ్డి సూచించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణను మంగళవారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, డిపిఎం సమ్మక్కలతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో దాగివున్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఉచిత కుటుంబ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఉచిత కుట్టు శిక్షణలో ప్రతిభను కనబరిచిన మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కుట్టుశిక్షణకు వచ్చే మహిళలు హాజరు శాతాన్ని పెంచుకోవాలని సూచించారు. ఉచిత కుట్టు శిక్షణ సందర్భంగా మహిళలకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. నాణ్యతతో కూడిన ఆహారాన్ని మహిళలకు అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. అంతకు ముందు మండలంలోని దర్దేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం ఎగుమతుల్లో జాప్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాచకొండ రమణాచారి, సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి హోమం




నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని మచ్చుపహడ్ గ్రామంలో శివరామ అంజనేయ నవగ్రహ సుబ్రమణ్యేశ్వర సమేత దేవాలయంలో మంగళవారం హనుమాన్ మాలాధారణ స్వాముల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, శ్రీరామ హనుమాన్ నామస్మరణతో కన్నుల పండుగలా నిర్వహించారు. పూజారులు పగిడిపల్లి శివాజీ, పగిడిపల్లి నరహరిల ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించారు. మొదటగా లక్ష్మి గణపతి హోమం, నవగ్రహ హోమం నిర్వహించి మాలాధారణ స్వాములకు మంత్రోపదేశం చేశారు. ఆంజనేయస్వామి సూక్తం, బలి ప్రధానం, పూర్ణహుతి పూజలను నిర్వహించారు. అనంతరం. తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయస్వామి హోమంలో 61 మం మాలాధారణ స్వాములు, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొనడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతో జైశ్రీరాం జైహనుమాన్ నామస్మరణతో మార్మోగింది. ఆంజనేయ స్వామి హోమం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను పూజారి పగిడిపల్లి శివాజీ మాలాధారణ స్వాములకు వివరించారు. కార్యక్రమంలో మాలాధారణ స్వాములు నేనావత్ రాజేందర్, బైదని రాజు, హన్మంతు, రాయరపు కృష్ణ, గొల్లపల్లి రాజశేఖర్, ఎక్సరి రాజు, రమేష్ ,యంజీ స్వాముల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ కె.శశాంక



నవతెలంగాణ-దంతాలపల్లి

మహిళలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా వైద్య సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ కె.శశాంక అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఆరోగ్య శ్రేయస్సే కర్తవ్యంగా ప్రతి మంగళవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహణను దంతాలపల్లి పిహెచ్‌సిలో కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. నమోదు రిజిస్టర్‌ను పరిశీలించి వచ్చిన 24 మందికి ఎలాంటి పరీక్షలు సలహాలు మెడిసిన్స్ అందిస్తున్నారని, పరీక్షల నమోదును పెంచాలని, నాణ్యత ప్రమాణాలతో వైద్య పరీక్షలు సేవలు అందించాలని, వ్యాధులు ఆర్థికంగా మానసికంగా నష్టపరుస్తాయని, సమస్యలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, రోగుల పట్ల మర్యాదగా ఉండాలని సమస్యలు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబానికి పెద్ద ఆసరాగా ఉంటారని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వైద్యాధికారులు పరీక్షించి టెస్టులు రాసిన యెడల తప్పనిసరిగా చేయించుకోవాలని, క్రమంతప్పకుండా మందులు వాడాలని కలెక్టర్ సూచించారు.వైద్యాధికారులు ఆరోగ్య మహిళా కార్యక్రమంపై విస్తత ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాము, సర్పంచ్ సుస్మిత, మెడికల్ ఆఫీసర్లు చైతన్య, స్పందన సిహెచ్ఓ బాలాజీ, తహసిల్దార్ శివానంద్, ఎంపీడీవో విజయలక్ష్మి, హెచ్‌వీలు రమణ, సుజాత, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ దగుల్ బాజీ మాటలు ప్రజలు నమ్మొద్దు

అమర వీరుల కుటుంబాలపై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు - ప్రియాంక మాటలు నవ్వు తెప్పిస్తున్నాయి...

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేని నిరుద్యోగ భృతి తెలంగాణలో ఇస్తారా..? మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ మాటలు దయ్యాల వేదాలు వల్లించిన ట్లుగా ఉన్నాయని, హత్య చేసి, శవం మీద దండలు వేసి కన్నీరు కార్చినట్లుగా కాంగ్రెస్ మాటలు ఉన్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానాలకు కారణమైన కాంగ్రెస్ నేడు మొసలి కన్నీరు కారుస్తున్నదనారు. పైగా అధికారంలోకి రాగానే అమర వీరుల కుటుంబాలకు ఉద్యోగాలిస్తాం, డబ్బులిస్తాం అని జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మాట్లాడుతున్న తీరు నవ్వు తెప్పిస్తున్నదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి తీరుపై విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆమర వీరుల కుటుంబాల గురించి కాంగ్రెస్ మాట్లాడటం అంటే హత్య చేసి, శవంపై దండలు వేసి కన్నీరు కారుస్తున్న చందంగా ఉందని అన్నారు. 25 ఏండ్ల కిందనే కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే, ఆత్మ బలిదానాలు జరిగేవా? అమర వీరుల కుటుంబాలు ఉండేవా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌చేసిన మోసంతోనే అనేక మంది బలిదానాలు చేసుకున్నారని, దేశం కోసం గాంధీ ఏ తరహాలో పోరాటం చేశారో, అదే తరహాలో తెలంగాణ కోసం కెసిఆర్ ప్రాణాలకు తెగించి, ఆమరణ దీక్ష చేపట్టి పోరాటం చేస్తే, కొనప్రాణాలతో ఉన్న కెసిఆర్ ఏమైనా జరిగితే, పరిస్థితి ఊహకందదన్న భయంతో కాంగ్రెస్ దిగి వచ్చి తెలంగాణ ఇచ్చేందుకు ఒప్పుకున్నది వాస్తవం కాదా..? అన్నారు. ఉద్యోగాల విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటి వరకు లక్షా 33వేల పై చిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా 80 వేలకు పై బడి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా నిరుద్యోగ భతి ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా..? అని ప్రశ్నించారు. రూ.500లకు మించి ఎక్కడైనా పెన్షన్ ఇస్తున్నారా..? రూ.2వేలకు మించి రైతు బంధు తరహాలో పెట్టుబడికి నిధులు ఇస్తున్నారా..? ఆలోచించు కోవాలని ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయని విధానాలు, తెలంగాణలో అమలు చేస్తామని ఎన్నికల కోసం, ఓట్ల కోసం గారడి మాటలు మాట్లాడుతున్నారని మంత్రి ఎర్రబెల్లి మండి పడ్డారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని నాశనం చేసిందే కాంగ్రెస్ అన్నారు. ఇక బిజెపి అధికారంలోకి రాగానే రూ.200లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి రూ.1200 చేశారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి, అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు కారకులై నేడు ధరలు తగ్గించాలని ధర్నాలు చేస్తుండటం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. దేశంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ వంటి అనేక హామీలు విస్మరించారని, ఈ దగుల్బాజీ పార్టీల మాటలు నమ్మకుండా తెలంగాణ ప్రభుత్వం కరోనా కాలంలో కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా చేపట్టిన, సంక్షేమ, అభివృద్ధి వివరాలను బిఆర్ఎస్ శ్రేణులు వివరిస్తూ, కాంగ్రెస్, బిజెపిలకి అడ్డుకట్ట వేయాలని పిలుపు నిచ్చారు.

ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరి నియంత్రించాలి

కౌన్సిలర్ల హక్కులు పరిరక్షించాలి : ఎమ్మెల్సీ రవీందర్రావుకు వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కేటాయించిన 50 కోట్ల ఎస్డిఎఫ్ నిధుల కేటాయింపు విషయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఏకపక్ష నిర్ణయాలు సమంజసం కాదని మున్సిపల్ కౌన్సిలర్ల హక్కుల పరిరక్షించాలని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ మునిసిపల్‌లో లీడర్లు వెన్నం లక్ష్మారెడ్డి, సుర్ణపు సోమయ్య, బి.అజయ్ సారధి రెడ్డి, టిఆర్ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ డిమాండ్ చేశారు.మంగళవారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. మహబూబాబాద్ పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా వచ్చిన 14,15 ఆర్థిక సంఘం నిధులు పట్టణ ప్రగతి నిధులు ప్రత్యేక నిధులు ఖర్చు చేసే విషయంలో వివిధ మార్గదర్శకాలు ఉన్నందున పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. వార్డులలో మౌలిక సదుపాయాలు అయిన రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం నామమాత్రంగానే జరిగిందన్నారు.పట్టణ ప్రగతి నిధుల మార్గదర్శకాలు నేపథ్యంలో పలుమార్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో రాజకీయాల కతీతంగా మూకుమ్మడిగా కౌన్సిలర్లు అందరూ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు వివరించడం జరిగిందన్నారు. అలాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన 2022-23 బడ్జెట్ సమావేశంలో ఈ అంశాన్ని కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ప్రతి వార్డు అభివృద్ధి కోసం కోటి రూపాయలు కేటాయించాలని ఎమ్మెల్యే ఎమ్మెల్సీల సమక్షంలో విన్నవించడం జరిగిందన్నారు. అదే సమావేశంలో 50 లక్షలు కేటాయించవలసిందిగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతి వార్డు కేటాయించిన 50 లక్షల రూపాయలు నిధులలో పనుల ఎంపిక విషయంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్థానిక కౌన్సిలర్లను పట్టించుకోకుండా వారి హక్కులను అవకాశాలను ప్రోటోకాలను సైతం విస్మరించి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా వార్డులలో పర్యటిస్తున్నారని వార్డుకు సంబంధం లేని వ్యక్తులతో పనులు ఎంపిక చేస్తున్నారని,ప్రజా ప్రయోజన పనులువిస్మరిస్తున్నారని అన్నారు. గత మూడేళ్లుగా వార్డులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాధానం చెబుతూ వచ్చిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరి చైర్పర్సన్ కమిషనర్ అధికారులు తీరుతో విస్కీ వేసారిపోయి మనస్థాపానికి గురయ్యారని అన్నారు. ఈ అన్ని విషయాలపై చర్చించి సమగ్ర పరిశీలన విచారణ జరిపి కౌన్సిలర్లకు తగిన న్యాయం చేయాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులు ఈ వ్యవహారంలో వ్యవహరిస్తున్న తీరునియంత్రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కౌన్సిలర్ బానోతు పద్మ సీతారాం, సిపిఐ కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న, కాంగ్రెస్ కౌన్సిలర్లు భూక్య శ్రీను, పోతురాజు రాజు, తాళ్లపల్లి జగన్, పూక్య సునీత, రవికుమార్, కోడి నాగలక్ష్మి, శ్రీనివాస్, టిఆర్ఎస్ కౌన్సిలర్లు భానోత్ హరిసింగ్, ఆరెంపుల విజయమ్మ, దండేబోయిన బుజ్జి, వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీను పాల్గొన్నారు.

అభయహస్తం, ఆమ్ ఆద్మీ డబ్బులు చెల్లించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో ఏపీఎంకు వినతి



నవతెలంగాణ-నెల్లికుదురు

డ్వాక్రా మహిళ గ్రూపు సభ్యురాలు అభయహస్తం, ఆమ్ఆద్మీ స్వాలంబం మహిళలు కట్టిన డబ్బులు తక్షణమే మహిళా గ్రూపు లబ్ధిదారులకు అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మహిళలు వివోఏలు సుమారు 100 మంది మహిళా సభ్యులతో కలిసి మంగళవారం అంబేద్కర్ సెంటర్ నుండి వెలుగు కార్యాలయం వరకు వారి ర్యాలీ నిర్వహించి లబ్ధిదారుల డబ్బులు తక్షణమే చెల్లించాలని వినతి పత్రాన్ని ఏపిఎం వరదయ్యకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు గత2013లో సంవత్సరంలో అభయాస్తం స్వవహాలంబన, జనశ్రీ ఆమ్ ఆద్మీ పేరుతో ప్రభుత్వం మహిళా సంఘ సభ్యులతో డబ్బులు కట్టించుకొని నేటి వరకు సంబంధించిన లబ్ధిదారులకు తిరిగి మహిళా సంఘ సభ్యురాలికి చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ప్రభుత్వంపై మండి పడ్డారు. తక్షణమే మహిళా సంఘం సభ్యురాలు చెల్లించిన డబ్బులు అదే విధంగా మహిళా సంఘ సభ్యురాళ్లకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, మహిళా సంఘ సభ్యురాలు మరణం చెందితే వారికి ఇన్సూరెన్స్ ద్వారా ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని గ్రామాల మహిళా సంఘాల సభ్యులతో కలిసి ఆందోళనలు చేస్తామని మహిళలు హెచ్చరించారు. వెంటనే స్పందించిన ఏపీఎం వరదయ్య పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏలు, గ్రామీణ ప్రాంత మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి' పనులు పూర్తి చేయాలి

ఎంపీపీ ఈదురు రాజేశ్వరీ ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

మనఊరు-మనబడి తొలి విడత పాఠశాలల్లో చేపట్టిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరీ ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో తొలి విడత 12 పాఠశాలలు ఎంపిక కాగా, ఆయా పాఠశాలల్లో చిన్న, చిన్న పనులు పెండింగ్ ఉంటే త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రజాప్రతినిధులను సంప్రదించి మిగతా పాఠశాలల్లో సైతం పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలన్నారు. మరికొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభించినా పురోగతిలేదని, అక్కడ వెంటనే ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి అయిన పనులను రికార్డు చేసి, బిల్లులను ఆన్లైన్లో నమోదు చేయించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు-మన బడి కార్యక్రమంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ నెల 15,16, 17 తేదీల్లో జరిగే సీఎం కప్ ఆటలపోటీలను గ్రామాల్లోని విద్యార్థులు, యువకులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లోనే క్రీడలు నిర్వహించాలన్నారు. క్రీడల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 15 వేలు ఖర్చు చేస్తుందని, క్రీడల కమిటీ చైర్మన్‌గా ఎంపీపీ, కన్వీనర్‌గా ఎంపీడీవో, సభ్యులుగా జడ్పీటీసీ, తహశీల్దార్, ఎస్సై వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్‌బాబు,ఎఈ అశోక్, సర్పంచులు వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, రావుల శ్రీనివాస్ రెడ్డి, చింతల భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, ఏఎస్ఐ కుమారస్వామి, నోడల్ హెచ్ఎం అల్లందాసు బిక్షపతి, కాంప్లెక్స్ హెచ్ఎంలు విజయ్ కుమార్, మడిపెద్ది వెంకన్న, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఆర్థిక ప్రగతిని సాధించాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

మహిళలు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని స్వశక్తితో ఆర్థిక ప్రగతిని సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని చిట్యాల రైతు వేదికలో కొనసాగుతున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మంత్రి సందర్శించారు. మహిళలతో ముచ్చటించి, శిక్షణ వసతులపై ఆరా తీశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ముందుకు పయనిస్తే కుటుంబంతోపాటు, సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల నైపుణ్యాన్ని గుర్తించడంతో పాటుగా, ప్రోత్సహిస్తోందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి, ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు శిక్షణతో పాటుగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. మహిళలందరూ ఈ కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో మహిళ సాధికారత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, విజయ్ పాల్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

నెలాఖరులోగా పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మనఊరు-మనబడి పాఠశాలల అభివృద్ధి పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మనఊరు-మనబడి పాఠశాలల అభివృద్ధి పనుల ప్రగతిని సంబంధిత మండల ప్రత్యేకధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ముగియక ముందే పనులు వేగవంతంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆసక్తి చూపని ప్రజాప్రతినిధులుతో సమావేశం ఏర్పాటు చేయాలని, వీలుకాని పక్షంలో ఇతర స్కూల్స్‌కు అవకాశమివ్వాలన్నారు. నెలాఖరులోగా సివిల్ వర్క్స్, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టే పనులు పూర్తి చేయాలన్నారు. పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, పాఠశాలలో కావాల్సిన డ్యూయల్ డెస్కులు, గ్రీన్ చాక్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యా సంవత్సరం మొదలయ్యేలోగా పనులు పూర్తి చేసి అందించాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, విద్యాశాఖ అధికారి రామారావు, ఇంజనీరింగ్ అధికారులు తానేశ్వర్, సురేష్, హేమలత, మండల ప్రత్యేక అధికారులు సూర్యనారాయణ, వెంకటరెడ్డి, సురేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పిడుగు పాటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-బయ్యారం

పిడుగు పాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీకి చెందిన చేబెల్లి చిన్న వెంకన్న(53)తన వ్యవసాయ పొలంలో మిరుప తోటలో చెత్తను తీస్తుండగా గాలి, వర్షం, ఉరుములు, మెరుపులు ఒక్కసారిగా రావడంతో పక్కనే చెట్టు కిందకు వెళ్లిన సమయంలో పిడుగు పడి మృతి చెందడం జరిగినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

ఇంటర్ ఫలితాల్లో గురుకులాల విద్యార్థినిల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో గురుకులాల విద్యార్థినిలు ప్రతిభను కనబరిచారు. మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు సత్తా చాటారు, కళాశాలలో చదివిన విద్యార్థినీలు ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణతను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో వి.భవాని 455, కే.సుష్మ 453, బైపిసిలో పూజశ్రీ 425, పి.సమీరా 423, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఎం.కావ్య 979, పి.అంకిత 959, బైపీసీ గ్రూపులో జి.నికిత 971, జె.శృతి 958 మార్కులను సాధించి పాఠశాలకు కళాశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో విద్యార్థినిలు 94 శాతం ఉత్తీర్ణతను సాధించారని పాఠశాల ప్రత్యేక అధికారి బైరపాక నవీన తెలిపారు. ఎంపీసీలో డి.శ్రావణి 445, బైపిసిలో జీ.స్పందన 412, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో మాళవిక 903, బైపిసిలో కె.కీర్తి 939 మార్కులు సాధించారని తెలిపారు. మండలంలోని గూడూరు గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు 100శాతం ఉత్తీర్ణతను సాధించగా, ప్రథమ సంవత్సరంలో నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ మనోహర తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ఏజెన్సీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గూడూరు

ఇంటర్ ఫలితాల్లో కొత్తగూడ, గూడూరు ఏజెన్సీ మండలాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. కేజీబివి గూడూరు కళాశాల నుండి బైపిసి మొదటి సంవత్సరం విద్యార్థి బానోత్ అనూష 440కి గాను 400, ద్వితీయ సంవత్సరంలో బి.జయశ్రీ 1000కి 852, ఎంపీసి మొదటి సంవత్సరం కే.రచన 470కి గాను 399, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఏ.చిత్ర 1000కి 836 మార్కులు సాధించి మంచి ప్రతిభ కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలోసాయి 955, నాగరాజు 954, బైపీసీలో ధరణి 979, శ్రీరామ్ 960 సీఈసీలో సమీరా 952 మేఘన 850, మొదటి సంవత్సరం ఎంపీసీలో రవళి 427, నందిని 418, బైపీసీలో రుచిత 432 శివాని 421, సీఈసీలో రాజశేఖర్ 428, అజయ్ 424 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా ప్రతిభ కనబరిచినట్లు ఇంచార్జి ప్రిన్సిపల్స్ సుమన్ తెలిపారు. దామరవంచ గురుకుల జూనియర్ కళాశాల నుండి సాయికుమార్ 938, జీవన్ లాల్ 941, నవీన్ 408, శ్రీకాంత్ 366 మార్కులు సాధించి టాపర్లు ఇచ్చినట్టు సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ముత్తయ్య తెలిపారు. కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం టాపర్లుగా ఎంపీసీలో భూక్య సురేష్ 948, బైపీసీలో హిందు 937, మహేష్ 929, అనుష 915, అఖిల 913, టి.అఖిల 909, కవిత 905 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో సమైక్య ప్రభంజనం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో స్థానిక సమైక్య జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర జిల్లా స్థాయిలో ర్యాంకులతో ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల కరస్పాండెంట్ అడ్డగోడ కల్పనా నరేష్ తెలిపారు. ఎంపీసీసెకండ్ ఇయర్ విభాగంలో ఎండి.నేహా 980 రాష్ట్ర సైన్స్ సాధించిందని తెలిపారు. బైపీసీ సెకండియర్ విభాగంలో డి.అన్నపూర్ణ 971 సీఈసీ సెకండ్ ఇయర్ విభాగంలో ఎస్. ముఖేష్ 937 మార్కులు సాధించి టాప్‌గా నిలిచారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో వి.సౌహిత్య 442, బీపీసీ విభాగంలో బి.గణేష్ 392, సీఈసీ విభాగంలో జి.నితీష్ 456 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 87శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు 87శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కోటేష్ తెలిపారు. కళాశాలలో 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కళాశాలలోని విద్యార్థినులు 23 మందికి 22 మంది, విద్యార్థులు 51 మందికి41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎంపీసీలో మనోజ్ కుమార్, వరలక్ష్మి, బైపిసిలో కోటేష్, సాత్విక కళాశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 70 మంది పరీక్షలకు హాజరు కాగా 52 మంది ఉత్తీర్ణత సాధించి 74శాతం ఉత్తీర్ణత పొందినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో గౌతమి, బైపిసిలో ప్రవళిక కళాశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో 10వ స్థానం - ఒకేషనల్‌లో 18వ ర్యాంకు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గత నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ సంవత్సరంలో 10వస్థానం, ద్వితీయ సంవత్సరంలో 8వ స్థానాన్ని సాధించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 3362 మంది విద్యార్థులు పరీక్షాలు రాయగా 2289 మంది ఉత్తీర్ణత సాధించగా 68 శాతం నమోదయ్యిందని, రాష్ట్ర స్థాయిలో 8వస్థానం దక్కించుకుందని, ప్రథమ సంవత్సరంలో 3241 మంది పరీక్షలకు హాజరు కాగా 1881 మంది పాస్ కావడంతో 58 శాతం నమోదైనట్లు, రాష్ట్ర స్థాయిలో 10వ స్థానం కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 1135 మంది పరీక్షలు రాయగా 687 మంది ఉత్తీర్ణత సాధించడంతో 60 శాతం ఉత్తీర్ణత నమోదై రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు కైవసం చేసుకున్నట్లు, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 1240 మంది పరీక్షలకు హాజరు కాగా 537 మంది పాస్ కావడంతో 43 శాతం ఉతీర్ణత నమోదై రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకునట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇంటర్మీడియట్ ద్వితీయ, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం విద్యార్థులు ఎంపిసి ద్వితీయ సంవత్సరం బోడ రాజేశ్వరి 968/1000 మార్కులు,బైపీసీలో బోడ బిందు 968/1000 ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయి మార్కుల జాబితాలో చేరారు. ప్రథమ సంవత్సరంలో నూనావత్ శ్రావణి మొదటి సంవత్సరం ఎంపిసిలో 410/470 మార్కులు సాధించింది. అత్యధికంగా ద్వితీయ సంవత్సరంలో ధరావత్ సతీష్ 904,ధరావత్ మానస 889, భరత్ 881,గుగులోతు అంజలి 851,శైలజ 782,హారిక 780,శ్రీలక్ష్మీ 779,త్రిష 767,బి.త్రిష 757,ఫర్జానా 739 మార్కులు సాధించారు. ఇనుగుర్తికి చెందిన దేవులపల్లి పూజితకు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 464 మార్కులు సాధించింది. నెక్కొండ టీఎస్ ఆర్జెసిలో ఇంటర్ చదువుతున్న పూజితను తండ్రి సునీల్ కుమార్, గ్రామస్తులు అభినందించారు.



ఆసియా ఖండంలోనే అద్భుతమైన కట్టడం క్రీస్తుజ్యోతి ప్రార్థనాలయం







నవ తెలంగాణ-ధర్మసాగర్

ఆసియా ఖండంలోనే అద్భుతమైన కట్టడం క్రీస్తు జ్యోతి ప్రార్ధన ఆలయమని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ శ్రేణులు, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు దైవజనులు రెవరెండ్ పాల్సన్ రాజ్, జయప్రకాష్‌ల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిం చిన ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిలో క్రీస్తుజ్యోతి ముగింపు వేడుకల్లో హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి చర్చిని సందర్శించి క్రీస్తు జ్యోతి ప్రధాన మందిరం వ్యవస్థపాకులు రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్, డాక్టర్ గోపు జయప్రకాష్ కలిసి చర్చి ప్రత్యేకతను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ జీవంఉట్టిపడేలా అపురూపమైన కట్టడాలు ఈ ప్రాంతంలో నిర్మించడం ప్రజలందరికీ అదృష్టమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు తమ కష్టాలను, శ్రమలను, ఓదార్పుగా విన్నవించుకోవడానికి ఈ ఆలయం ఎంతగానో ఉపయోగపడుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అనంతరం నాయిని రాజేందర్రెడ్డి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అద్భుత కట్టడం మన ప్రాంతంలో ఉండడం చాలా గర్వకారణం అని ఈ కట్టడాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కమనీయమైన ఆలయ నిర్మాణం నిర్మించిన నిర్వహణకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మందిరం వ్యవసాపకులు దైవజనులు రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజు, డాక్టర్ గోపు జయ ప్రకాష్ లని శాలువాలతో పుష్పగుచ్చాలతో వారు సన్మానించారు.

కార్యక్రమంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, పార్టీ నాయకులు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బొజ్జపల్లి రాజయ్య తనయుడు బొజ్జపల్లి సుభాష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గోనెల శీను, గిరిజన మోర్చ జిల్లా ప్రధన కార్యదర్శి భూ క్య అనిల్ నాయక్,చిల్పూర్ మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ గుంజ రఘుపతి, శక్తీ కేంద్ర ఇంచార్జి బత్తిని రాజు,బూత్ అధ్యక్షులు మండ్ల రాజన్న, యుగంధర్, కాంగ్రెస్ నాయకులు మాజీ టీపీసీసీ సభ్యులు గంగారపు అమృతరావు, జిల్లా నాయకులు పులి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి కారణమైన ఆసుపత్రి రిజిస్ట్రేషన్ రద్దు

ఉత్తర్వులు జారీ చేసిన డీఎంహెచ్ఓ

'నవతెలంగాణ' ఎఫెక్ట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలో డాక్టర్ సముద్రాల శంకర్ నిర్వహిస్తున్న శ్రీసాయి క్లినిక్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తూ హన్మకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.సాంబశివరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెలరోజుల నుంచి 'నవతెలంగాణ' దినపత్రికలో వరుస కథనాలకు స్పందించిన జిల్లా వైద్యాధికారులు ఎట్టకేలకు విచారణ చేసి సంంబంధిత డాక్టర్ నిర్వహిస్తున్న క్లినిక్‌ను రిజిస్ట్రేషన్ రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీచేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే గత నెల 10వ తేదీన హసన్‌పర్తికి చెందిన మీసరకొం డ సత్యనారాయణ కుమారుడు అవినాష్ అనే 13ఏళ్ల బాలుడు వైద్యం కోసం డాక్టర్ సముద్రాల శంకర్ వద్దకు వెళ్లగా వైద్యం వికటించి బాలుడు మృతి చెందాడు. మృతి ఘటనపై మృతుని తండ్రి సత్యనారాయణ హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌తో పాటు జిల్లా వైద్యాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై నవతెలంగాణ దినపత్రికలో ఏప్రిల్ 11వ తేదీన వైద్యం వికటించి బాలుడి మృతి... మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన... ఆసుపత్రి ముందు... రహదారిపై ధర్నా రాస్తారోకో..., ఏప్రిల్ 14వ తేదీన వైద్యం వికటించి బాలుడి మృతిపై విచారణ.. క్లినిక్‌ను సందరించిన అడిషనల్ డీఎంహెచ్ఓ.. పరారీలో డాక్టర్ సముద్రాల శంకర్... ఏప్రిల్ 24వ తేదీన బాలుడి మృతిపై నత్తనడకన విచారణ.. 13 రోజులైన విచారణకు సహకరించని వైద్యుడు... పోలీసు, వైద్యశాఖ అధికారులకే చుక్కెదురు.. లొంగని వైద్యుడి తీరుపై పలు అనుమానాలు అనే వరుస కథనాలతో నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనాలకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.సాంబశివరావు స్పందించారు.

బాలుడి మృతిపై హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైనట్లు గుర్తించారు. బాలుడి వైద్య చికిత్సపై జిల్లా వైద్యాధికారులు నివేధిక ఇవ్వాలని శ్రీసాయి క్లినిక్ యాజమాన్యం డాక్టర్ సముద్రాల శంకర్‌కు ఆదేశాలు జారీచేయగా సంబంధిత డాక్టర్ సముద్రాల శంకర్ ఇచ్చిన సమాధానాలకు సంతృప్తి చెందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.సాంబశివరావు ప్రస్తుతం శ్రీసాయి క్లినిక్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. విచారణ పూర్తి అయ్యే వరకు ఆసుపత్రిలో ఎటువంటి వైద్య చికిత్సలు అందించరాదని, తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010, రూల్స్ 2011 ప్రకారం శ్రీసాయి క్లినిక్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆ ఉత్తర్వుల్లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.సాంబశివరావు వెల్లడించారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూక్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలోని 12 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 1335మంది కాంట్రాక్ట్ అధ్యాప కులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకి వినతి పత్రం అందించారు. దీనికి స్పందించిన తమ్మినేని వీరభద్రం సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాస్తానని అదేవిధంగా మిమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు సంపూర్ణ మద్దతు సిపిఎం పార్టీ ఇస్తుందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఎసి కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్, డాక్టర్ ఓ.రవీందర్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కవిత, డాక్టర్ వినుత, డాక్టర్ గడ్డం కృష్ణ, జరుపుల చందూలాల్, డాక్టర్ ఈ అంజన్‌రావు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ఎం.లింగయ్య, డాక్టర్ రాధిక, డాక్టర్ మధుకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీసాయి జూనియర్ కళాశాల ప్రభంజనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రామారం, ఎర్రగట్టుగుట్ట శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడమే కాకుండా విజయదుందుబి మ్రోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.శివకుమార్ మాట్లాడుతూ కళాశాల నుంచి ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సట్ల రచన 467/470 మార్కులు, సిరిపురం వర్షిత 465/470 మార్కులు, దుర్కి అక్షయ, పాక యశ్వంత్ 464/470 మార్కులను సాధించినట్లు తెలిపారు. అలాగే బైపీసీ విభాగంలో సర్కారు భూమిక 435/440 మార్కులు, సీఈసీ విభాగంలో షేక్ ఆహసన్ 487/500 మార్కులను, ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో కృష్ణబచర్ 977/1000 మార్కులను సాధించినట్లు వెల్లడించారు. ఇంటర్ ఫలితాల్లో అత్యంత ప్రతిభకనబర్చి స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపక సిబ్బందిని కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉప్పుల కుమారస్వామి, డైరెక్టర్లు అనుమాండ్ల విద్యాసాగర్, ఆకుతోట శాంతారాంకర్ణ, పంజాల ప్రభాకర్, మారం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను వెల్లడించాలి

ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ



నవతెలంగాణ-నర్సంపేట

దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లను వెల్లడించాలని మహాజన సోషలిస్టు జాతీయ నేత వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు 5వ రోజు ముగించారు. ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇంచార్జి కళ్లెపల్లి ప్రణయ్ దీప్ అధ్యక్షతన నిర్వహించిన దీక్షలను సందర్శించి మంద కుమార్ మాట్లాడారు. దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించి బీఆర్ఎస్ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకం లబ్దిదారుల నుంచి లక్షలాదిగా వసూళ్లుచేసిన లబ్ధిదారులకు తిరిగి చెల్లించాలన్నారు. ఎమ్మెల్యేలపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి వద్ద ఉన్న అవినీతి ఎమ్మెల్యేల చిట్టాను తెప్పించుకొని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు ఎంఎస్‌పీ నియోజకవర్గం కోకన్వీనర్ తడుగుల విజయ్, డీబీఆర్‌పీ వ్యవస్థాపక అధ్యక్షులు అందే రవి, ఎంఎస్పీ నాయకులు బోయిని నారాయణ, మునిగే యాకోబు, మహిళా నాయకులు గుంపుల మాలతి, కొండేటి లావణ్య, సరోజన మమత. అలేఖ్య, అనిత, రమాదేవి, స్వప్న, మంజుల, రజిత, వీహెచ్‌పీ నాయకులు బాబు, రాజు యాదవ్, రమేష్, శ్రీనివాస్, మాతాంగి, బాబు రాజు, సరోజన, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఏకశిల విద్యార్థుల ప్రభంజనం





నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంటర్ ఫలితాల్లో ఏకశిల విద్యార్థులు అత్యంత ప్రతిభకనబర్చి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి ఆయన మాట్లాడారు. ఇంటర్‌ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో వి.అనుష, ఎన్.శివమణి 990/1000 మార్కులు, ఎంపీసీ విభాగంలో బి.అలేఖ్య 990, ఎ.ప్రణవ 987 మార్కులు, సీఈసీ విభాగంలో ఆర్.గాయత్రి 979, పి.వైష్ణవి 974, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ఆర్.శ్రీవాగ్దేవి, డి.వర్షిత, జినితీష్‌రెడ్డిలు 464 మార్కులు, బైపీసీ విభాగంలో డి.సుమనశ్రీ 434, సీఈసీ విభాగంలో ఎస్‌కె.హీన, ఎ.శ్రీవాణి 490 మార్కులు సాజించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం.జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డితో పాటు బోధనబోధనేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో హసన్‌పర్తి జీజేసీ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంటర్ ఫలితాల్లో హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభకనబర్చి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునిత తెలిపారు. కళాశాలకు చెందిన విద్యార్థిని కళ్యాణ్‌రామ్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో 982/1000 మార్కులను, అభిలాష్ 962 మార్కులు, సీఈసీలో సమీర్ 944, అక్షయ 934, చందన 924, యామిని 834, బైపీసీలో సౌమ్య 935, రమ్యశ్రీ 871 మార్కులతో రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంసీపీలో శ్రీవర్ధన్ 459, అనుచరణ్ 456, మయూరి 450, సీఈసీలో స్వర్ణ 394 మార్కులు సాధించినట్లు తెలిపారు. జిల్లాలోనే అధిక ఉత్తీర్ణతా శాతాన్ని సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ మతి సునీత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభకనబర్చిన విద్యార్థులను కళాశాల అభివద్ధి కమిటీ బాధ్యులు చకిలం రాజేశ్వర్‌రావు, అధ్యాపకులు కుమార్, చాంప్లా, డాక్టర్ కొమురారెడ్డి, సదానందం, రఘురామ్, హరిప్రసాద్, కమలాదేవి, డాక్టర్ పద్మారాణి, సాయి ప్రసాద్, సైదులా సాహెబ్, సుమలత,, వినయ్ కుమార్‌లు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన వర్షితనందు

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో హసన్‌పర్తికి చెందిన ఎలుకరాజు వర్షితనందు ఎంపీసీ విభా గంలో 466/470 మార్కులను సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించినట్లు సెయింట్ మేరీస్ హైస్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈ సం దర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పాకల తిరుమలేశ్వర్‌రెడ్డి, ఎలుకరాజు సదా నందం, బద్రి నారాయణరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, వెల్గటి కల్పనలు ఇంటర్ ఫలి తాల్లో అత్యంత ప్రతిభకనబర్చిన పాఠశాల విద్యార్థినీ ఎలుకరాజు వర్షితనందును అభినందించారు.